విశాలాంధ్ర



ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

శనివారం 12 ఏప్రిల్ 2025 8 పేజీలు

పీ-4తో పేదల ఆర్థికాభివృద్ధి

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

విశాలాంధ్ర- నూజివీడు: సమాజంలో ఆర్థిక అసమానతలు తగ్గించేందుకు అట్టడుగున ఉన్న పేద కుటుంబాలను అభివృద్ధిలోకి తెచ్చి వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పడేందుకు సమాజంలో ఆర్థికంగా బలపడిన పది శాతం మంది మార్గదర్శకులుగా ముందుకు రావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పిలుపునిచ్చారు. శుక్రవారం ఏలూరు జిల్లా ఆగిరిపల్లిలో పీ 4 కార్యక్రమం కింద ఎంపికైన కుటుంబాలకు చేయూతనివ్వడానికి ముందుకు వచ్చిన పారిశ్రామికవేత్తలతో సమావేశాన్ని నిర్వహించారు. ఆగిరిపల్లి మండలంలో మొత్తం 206 బంగారు కుటుంబాలను అధికారులు గుర్తించి వారిని మార్గదర్శకులకు అప్పగించే కార్యక్రమం నిర్వహించారు. చంద్రబాబు బంగారు కుటుంబ సభ్యులు, పరిశ్రమకు వేత్తలతో మాట్లాడించారు. ఈ సందర్భంగా బంగారు కుటుంబ సభ్యురాలు రేష్మ తన భర్త ఆటో డ్రైవర్ అని ముగ్గురు పిల్లలతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని, సొంత ఇల్లు కూడా లేదని తమను ఆదుకోవాలని చంద్రబాబును కోరింది. మరో బంగారు కుటుంబ సభ్యురాలు బోనం లక్ష్మీ దుర్గ మాట్లాడుతూ తన భర్త బోన్ క్యాన్సర్ తో చనిపోయాడని పాప,బాబు ఉన్నారని, తనకు వితంతు పెన్షన్ కూడా రావడం లేదని జీవనో పాధి కల్పించాలంటూ వేడుకొంది. వెంటనే స్పందించిన చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ లక్ష్మీ దుర్గకు వెంటనే పెన్షన్ మంజూరు చేయాలని కలెక్టర్ వెట్రి సెల్విని ఆదేశించారు. మార్గదర్శకులుగా బంగారు కుటుంబాలను ఆదుకోవడానికి ముందుకు వచ్చిన నూజివీడు సీడ్స్ అధినేత మండవ ప్రభాకర్, కుశలవ గ్రూప్ నుండి వచ్చిన సిద్ధార్థ, మోడల్ డైరీ అధినేత పిన్నమనేని ధన ప్రకాష్, నితిన్ కృష్ణ కన్స్ట్రక్షన్స్ అధినేత మంత్రి పార్థసారథి తనయుడు కొలుసు నితిన్ కృష్ణలు మాట్లాడుతూ పీ 4 స్కీమ్ అద్భుతమైన పథకం అని పేదల అభివృద్ధి విషయంలో ప్రభుత్వానికి చేదోడుగా ఉంటామని హామీ ఇచ్చా రు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ పేదల జీవితాల్లో వెలుగులు వచ్చేవరకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. సమాజంలో ఆర్థికంగా అభివృద్ధి చెందిన పది శాతం మంది ముందుకు వచ్చి అట్టడుగు వర్గాల అభివృద్ధికి చేయూతనివ్వాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల్లో స్కిల్ డెవలప్మెంట్ అభివృద్ధి చేయాలని తద్వారా వారి అభ్యున్నతికి మార్గం ఏర్పడుతుందన్నారు. సమాజంలో ఆర్థిక అసమానతలు తగ్గాలని, పేదలను పైకి తీసుకువస్తే చేయూతనిచ్చిన వారు చిరస్థాయిగా గుర్తుంటారన్నారు. కార్యక్రమం చివరిగా మార్గదర్శకులుగా ముందుకు వచ్చిన పారిశ్రామికవేత్తలను సత్కరించారు.

సమాజ శ్రేయస్సు ఆకాంక్షించిన మహాత్మాజ్యోతిరావ్ పూలే

కలెక్టర్ పి ప్రశాంతి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు

2లో

వెనుకబడిన వర్గాల అభ్యున్నతికీ కృషి

జలవనుల శాఖామంత్రి నిమ్మల రామానాయుడు

విశాలాంధ్ర-పాలకొల్లు: మహాత్మా జ్యోతిరావు పూలే స్ఫూర్తిగా నియోజకవర్గ అభివృద్ధికి, వెనుకబడిన తరగతుల వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తానని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. శుక్రవారం పాలకొల్లు బస్టాండ్ సమీపంలోని అడబాల థియేటర్ వెనుక భాగంలో జ్యోతిరావు ఫూలే జయంతి సందర్భంగా ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో బీసీ వర్గాలకు ఉపకరణాల పంపిణీకి ఏర్పాటుచేసిన సమావేశానికి రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొన్న కార్యక్రమానికి జిల్లా ▶మిగతా 2లో..

రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలి

సీపీఐ పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు

విశాలాంధ్ర -తణుకు: స్వేచ్ఛా, స్వాతంత్ర్యం, సమానత్వం, సౌభ్రాతృత్వం లక్ష్యంగా ఆవిర్భవించిన భారత రాజ్యాంగం కేంద్ర ప్రభుత్వం మతతత్వ పాలన కారణంగా ప్రమాదంలో వుందని బీజేపీ పాలనలో లౌకికవాదం, మానవ హక్కులకు ప్రమాదం ఏర్పడిందని, రాజ్యాంగ లక్ష్యాలు నెరవేర్చడానికి, ప్రజాస్వామ్య మనుగడకు, రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని సిపిఐ పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు పిలుపునిచ్చారు. మార్చి 23 భగత్ సింగ్ వర్ధంతి నుంచి ఏప్రియల్ 14 అంబేద్కర్ జయంతి వరకు రాజ్యాంగాన్ని పరిరక్షించాలని కోరుతూ సిపిఐ జాతీయ సమితి ఇచ్చిన పిలుపులో భాగంగా రాజ్యాంగ పరిరక్షణ కోరుతూ శుక్రవారం సీపీఐ తణుకు పట్టణ సమితి ఆధ్వర్యంలో తణుకు పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తణుకు నరేంద్ర సెంటర్లో జరిగిన సభలో భీమారావు మాట్లాడుతూ గత పదకొండేళ్లుగా దేశంలో మోడీ పాలనలో ప్రజాస్వామ్యం అపహాస్యమవుతుందని, మోడీ పరివారం రాజ్యాంగపై దాడి చేస్తున్నారని, లౌకిక వ్యవస్థకు తూట్లు ▶మిగతా 2లో..

వక్ఫ్ చట్ట సవరణ రాజ్యాంగ విరుద్ధం

- 17 సీపీఐ నేత రామకృష్ణ పర్యటనను జయప్రదం చేయండి
- సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు

విశాలాంధ్ర-రాజమండ్రి: బీజేపీ అధికారంలోకి వచ్చాక దేశంలో మైనారిటీలకు, దళితులకు, క్రైస్తవులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. బీజేపీ తన హిందుత్వం మతోన్మాద ఎజెండా అమలులో భాగంగా ముస్లిం ప్రజలపై విద్వేషాన్ని చిమ్ము తూ అనేక దాడులు చేస్తుందని సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు వెల్లడించారు. శుక్రవారం ఉదయం స్థానిక జట్ల సంఘం కార్యాలయంలో యూనియన్ మేస్త్రీల సమావేశం జట్ల సంఘ అధ్యక్షులు కుంద్రపు రాంబాబు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన తాటిపాక మధు మాట్లాడుతూ వక్ఫ్ చట్ట సవరణ ద్వారా ముస్లింల ధార్మిక, సామాజిక, సాంస్కృతిక సంస్థలపై దాడి తలపెట్టనున్నారని ఆరోపించారు. ఈ చట్టం ముస్లిం ఆస్తుల కబ్జా చేయడానికి తప్ప, వక్ఫ్ ఆస్తులు అభివృద్ధికి కాదన్నారు. డోనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్ష పదవి చేపట్టిన తర్వాత అంతర్జాతీయ రంగంలో వేగంగా మార్పులు వస్తున్నాయని భారత దేశంలో రాజకీయ పరిస్థితి చూస్తే బిజెపి పాలనలో నిరంకుశ హిందుత్వ కార్పొరేట్ రాజ్యం పట్టు మరింత బిగిసేలా చేయడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నవని అన్నారు కార్మిక వర్గం, రైతాంగం, శ్రామిక వర్గంలో వివిధ తరగతులు చేసిన ఉమ్మడి పోరాటం వల్ల మోడీ ప్రభుత్వంపైన, అలాగే దాని హిందూత్వ కార్పొరేట్ అనుకూల విధానాలపైన వ్యతిరేకత మరింత బలోపేతమైందిని ఆయన అన్నారు. గత మూడు దశాబ్దాలుగా అమెరికా అధిపత్యంలో సాగుతున్న అంతర్జాతీయ క్రమాన్ని రెండు మాసాల స్వల్ప వ్యవధిలో ట్రంప్ ప్రభుత్వం తలకిందులుగా మార్చింది. 'అమెరికానే ప్రప్రథమం. అమెరికా మళ్లీ గొప్ప స్థానంలోకి' వంటి నినాదాలతో ▶మిగతా 2లో..

సమాజ శ్రేయస్సు ఆకాంక్షించిన మహాత్మాజ్యోతిరావ్ పూలే

మొదటి పేజీ తరువాయి

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : సమాజంలో చైతన్యం తీసుకుని రావడం ద్వారా స్ఫూర్తి నింపిన మహాత్మా జ్యోతిరావ్ పూలే నాడు వేసిన ప్రతి అడుగు నేడు బడుగు బలహీన వర్గాలు వారు ఉన్నతమైన స్థానంలో నిలవడానికి కారణం అనడంలో ఎటువంటి సందేహం లేదని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. నేడు, మనం ఇక్కడ ఈ స్థాయిలో ఉన్నామంటే అందుకు కారణం ఆనాడు ఆయన వేసిన పునాది అని నిస్సందేహంగా చెప్పవచ్చు అన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక గోదావరి గట్టు సమీపంలోని జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద రాష్ట్ర ప్రభుత్వం వేడుకగా 199వ జ్యోతిరావు పూలే జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ భారత దేశంలో మహాత్మా అని ఇద్దరు వ్యక్తులను మాత్రమే పిలుచుకోవడం జరుగుతుందని, ఒకరు మహాత్మా గాంధీ అయితే ఇంకొకరు మహాత్మా జ్యోతిరావ్ పూలే అన్నారు. వారి పేరుకు ముందు మహాత్మా అని సంబోధించడమే, వారికి సమాజం ఇచ్చిన గౌరవానికి ప్రత్యక్ష నిదర్శనం అని కలెక్టర్ కొనియాడారు. శాసన మండలి సభ్యులు సోము వీర్రాజు మాట్లాడుతూ, భారత దేశ స్వాతంత్య్ర పోరాటానికి ముందు నుంచే ప్రథమ సామాజిక తత్వ వేత్తగా కుల వివక్ష కు వ్యతిరేకంగా, అణచి వేయబడుతున్న వర్గాల వారికి ఆత్మస్థైర్యం కల్పించడం కోసం పోరాటం చేసిన వ్యక్తి మహాత్మా జ్యోతిరావ్ పూలే అన్నారు. సభాధ్యక్షులు, రాజమండ్రి అర్బన్ శాసన సభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ, జ్యోతిరావు పూలే, డా బిఆర్ అంబేద్కర్ ల అభ్యుదయభావాల నుంచి స్ఫూర్తి పొందడం కోసం వారిని స్మరించు కోసం ఇరువురి చిత్రపటాలు ఇక్కడ ఏర్పాటు చేసి స్మరించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడు, ఎస్ ఈ, ఏపీ ఈపీడీసీఎల్, కే తిలక్ కుమార్, జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి బి.శశాంక, శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడిపూడి సత్తిబాబు, స్థానిక నాయకులు నయనాల కృష్ణారావు, ఆదిరెడ్డి అప్పారావు, ఆర్యపురం బ్యాంక్ చైర్మన్ చల్లా శంకర్రావు, మున్సిపల్ ఈఈ, మాధవి, అసి స్టెంట్ బీసీ వెల్ఫేర్ అధికారులు ముత్యాల సుబ్బారావు, పి రామకృష్ణ, ఎస్సీ ఎస్టీ బిసి అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

వెనుకబడిన వర్గాల అభ్యున్నతికీ కృషి

కలెక్టర్ చదలవాడ నాగరాణి ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. తొలుత జ్యోతిరావు పూలే చిత్రపటానికి మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు,జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.రాష్ట్ర జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ బలహీన వర్గాల అభివృద్ధి స్థానిక సంస్థలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించిన పార్టీ టిడిపి అన్నారు.జ్యోతిరావు పూలే స్ఫూర్తితో వారి జయంతి రోజున బీసీలకు ధర్మారావు ఫౌండేషన్ ద్వారా చేతివృత్తులకు, కులవృత్తులకు 50 మంది గీత కార్మికులకు, కొబ్బరి తెంపు కార్మికులకు మోకులు, కుట్టుమిషన్లు, కూరగాయలు, పళ్ళు, టిఫిన్లు అమ్మే వారికి తోపుడుబండ్లు అందజేస్తున్నామన్నారు. ఇవే కాకుండా తరచూ సామాజిక సేవా కార్యక్రమాలను ధర్మారావు ఫౌండేషన్ ద్వారా చేస్తున్నామన్నారు.పాలకొల్లు నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో మూడు మండలాలకు మండల అధ్యక్షుల పదవులను బీసీ సామాజిక వర్గానికి ఇవ్వడం జరిగిందన్నారు. ఏఎంసీ చరిత్రలో ఇప్పటివరకు ఎన్నడూ లేనివిధంగా మొట్టమొదటిగా బలహీనవర్గాల అభివృద్ధికి పదవులు ఇవ్వడంతో పాటు వైస్ చైర్మన్ గా దాసరి రత్నకు రాజుకు పదవిని ఇవ్వడం జరిగిందన్నారు. గౌడ, శెట్టిబలిజ భవన నిర్మాణం కలగా మిగలకూడదని స్థల వివాదాన్ని పరిష్కరించి రూ.1.50 కోట్ల రూపాయలతో పనులను ప్రారంభించడం, తదనంతరం 2019 నుండి 5 సంవత్సరాల కాలంలో ఆ భవనానికి సంబంధించి పని కూడా కూడా చేపట్టడం జరగలేదన్నారు.జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు జిల్లాలో ఘనంగా జరుపు కుంటున్నామన్నారు.సుమారుగా రెండు వందల సంవత్సరాల తర్వాత కూడా ఒక వ్యక్తిని గుర్తు చేసుకుంటూ జయంతి వేడుకలు జరుపుకుటున్నామంటే ఆయన ఎంత గొప్ప వ్యక్తో మనం తెలుసుకోవచ్చన్నారు.

.చివరిగా జిల్లాలోని 400 మంది బిసి, ఇ.డబ్ల్యు.ఎస్, కాపు కార్పొరేషన్ వర్గాలకు చెందిన లబ్ధిదారులకు రూ.11.50 కోట్ల మెగా చెక్కును మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు,జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి చేతుల మీదగా అందజేశారు.తొలుత గాంధీ బొమ్మ సెంటర్ నందు మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో దాసిరాజు, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి గణపతి రావు, లీడ్ బ్యాంక్ మేనేజర్ నాగేంద్ర ప్రసాద్, తహసీల్దార్ దుర్గా కిషోర్, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ రావు,ఏఎంసీ చైర్మన్ కోడి విజయ భాస్కరరావు, స్థానిక నాయకులు బోనం చినబాబు,జీవి, కె.గౌరు నాయుడు, కడలి గోపి, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, మామిడి శెట్టి పెద్దిరాజు,ప్రజా ప్రతినిధులు, నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్ చట్ట సవరణ రాజ్యాంగ విరుద్ధం

మొదటి పేజీ తరువాయి

ట్రంప్ అత్యంత వేగంగా సామ్రాజ్యవాద దుందుడుకు దాడికి సిద్ధమైపోయాడనేది స్పష్టంగా కనిపిస్తోందని ఆయన అన్నారు. ఇది దాని సన్నిహిత మిత్రులైన నాటో, యూరప్‌లతో అమెరికా సంబంధాలపై ప్రభావం చూపిస్తుందని దక్షిణాఫ్రికా వంటి పేద దేశాలలో శత్రుపూరితమైన చొరబాటులను పెంచుతున్నదని పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ సాగిస్తున్న ఘోరమైన మరణహోమ దాడికి వత్తాసునిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కారణాల వల్లనే ట్రంప్ అధ్యక్ష కాలం ఇప్పటి వరకు స్తబ్దుగా వున్న సామ్రాజ్యవాదుల అంతర్గత ఘర్షణలతో సహా అన్ని రకాలైన ప్రధాన సామాజిక వైరుధ్యాలను తీవ్రతరం చేసింది అన్నారు. సుంకాలు, వీసాల విషయంలో ట్రంప్ సర్కారు భారత దేశానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నా పట్టించుకోకుండా నరేంద్ర మోడీ నిశ్చలమైన మద్దతునిస్తూనే ఉంది. అమెరికా సామ్రాజ్య వాదపు సరికొత్త దుందుడుకు పాత్రకూ భారతదేశ అండగా వుండడం గమనార్హం అని మధు అన్నారు. కార్పొరేట్ అనుకూల నయా ఉదారవాద విధానాలకు వ్యతిరేకంగా సాగే వర్గ పోరాటాలు, ప్రజా పోరాటాల ద్వారా మోడీ ప్రభుత్వా నికి, బిజెపికి వ్యతిరేకంగా పోరాడాలిని పిలుపు నిచ్చారు. ప్రజాస్వామ్యంపై బిజెపి చేస్తున్న నిరంకు శ దాడులనూ రాజ్యాంగాన్ని, రాజ్యాంగ వ్యవస్థలను దెబ్బ తీసే నిరంకుశ చట్టాలకు వ్యతిరేకంగా అన్ని లౌకిక ప్రజాస్వామ్య శక్తులతో కలిసి పని చేయాలని ఈ దృక్పథంతో పార్టీ 'ఇండియా' వేదిక వంటి లౌకిక ప్రతిపక్ష శక్తుల విశాల వేదికలను కొనసాగించ దానికి కృషి చేస్తుందిని అన్నారు. ఆహార భద్రత, మహిళలపై అత్యాచారాలు, జాతీయ విద్యా విధానం, నిరుద్యోగం వంటి అంశాలపై మహిళలు, విద్యార్థులు, యువత రంగంలో నిలిచి పోరాడుతున్నారు. రాబోయే రోజుల్లో నయా ఉదారవాద విధానాలకు వ్యతిరేకంగా ప్రతిఘటనను విస్తృతపరచాలిని పిలుపునిచ్చారు. కార్మిక వ్యతిరేకమైన నాలుగు లేబర్ కోడ్ల విధింపునకు వ్యతిరేకంగా ఇప్పటికే కేంద్ర కార్మిక సంఘాలు మే 20వ తేదీన సమ్మెను అన్ని వర్గాల జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సీపీఐ నగర కార్యదర్శి వి కొండలరావు, సంఘ కార్యదర్శి సప్ప రమణ, అధికార బడి దేముడు బాబు, అప్పల నాయుడు , రామారావు, దుర్గా ప్రసాద్, వెంకట్రావు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలి

మొదటి పేజీ తరువాయి

పాడుస్తున్నారని, రాజ్యాంగం అమలు ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. త్రిభాషా సూత్రం పేరుతో దక్షిణాది రాష్ట్రాలపై హిందీ భాషను రుద్దుతున్నారని, మరో పక్క ప్రాంతాల మధ్య, మతాల మధ్య, కులాల మధ్య చిచ్చు పెడుతున్నారని కోనాల విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను తెగనమ్మేస్తూ కార్పొరేట్ వర్గాలకు మేలు చేస్తున్నారని, మణిపూర్ లో గృహ దహనాలు, హత్యలు, మహి ళలను వివస్త్రలను చేసి ఊరేగిస్తున్న అమానవీయ పరిస్థితులు ఆందోళన కలిగిస్తున్నాయన్నారు.పాలకుల అరాచకాలను ప్రశ్నిస్తున్న జర్నలిస్టు గౌరీ లంకేష్, దబోల్కర్, గోవింద పన్సారే, కల్బుర్గి వంటి ప్రజాస్వామ్యవాదులను హత్యలు చేస్తున్నారని, నల్లసాగు చట్టాలు తెచ్చి రైతులకు సంకెళ్లు వేస్తున్నారని, నాలుగు లేబర్ కోడ్ల పేరుతో కార్మికుల హక్కులు కాలరాస్తున్నారని వారి ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని భీమారావు పేర్కొన్నారు. సర్దార్ భగత్ సింగ్ బ్రిటిష్ దాస్యశృంఖలాల నుంచి భారత దేశాన్ని విడిపించడాని తన ప్రాణాలను తృణప్రాయంగా అర్పించి ఉరికంబమెక్కిన దేశ భక్తుడిని పేదరికంలేని, దోపిడీ రహిత సమాజం కోసం కలలు కన్నారని ఆయన ఆశయాలకు పాలకులు తుంగలో తొక్కుతున్నారని కోనాల ఆగ్రహం వ్యక్తం చేశారు. అణచివేత, వివక్షత లేని సమాజ నిర్మాణమే లక్ష్యంగా రాజ్యాంగాన్ని అందించిన అంబేద్కర్ ఆశయాలను తుంగలోకి తొక్కుతున్నారన్నారు. సీపీఐ తణుకు పట్టణ కార్యదర్శి బొద్దాని నాగరాజు మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంతో ఏ సంబంధంలేని నేటి పాలకులు రాజ్యాంగాన్ని తిరగ రాయడానికి కుట్రలు పన్నుతున్నారని, రాజ్యాంగ వ్యవస్థలను కూల్చేస్తున్నారని, స్వేచ్ఛ, సమానత్వం, లౌకిక వాదం, ఫెడరల్ స్ఫూర్తికి వ్యతిరేకంగా నేడు పాలన సాగిస్తున్నారన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి పెను ప్రమాదం ఏర్పడిందని, రాజ్యాంగాన్ని సంరక్షించుకునే బాధ్యత ప్రతి ఒక్కరికీ వుందన్నారు. ఏపీ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సికిలే పుష్పకుమారి మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణే దేశ ప్రజల మధ్య ఐక్యత సాధిస్తుందన్నారు. కుల, మత, లింగ వివక్షతకు తావులేని రాజ్యాంగ పరిరక్షణ అందరి ధ్యేయం కావాలన్నారు.ఏప్రియల్ 14 వరకు సీపీఐ చేపట్టిన రాజ్యాంగ పరిరక్షణ ప్రచార కార్యక్రమల్లో ప్రజలు భాగం పంచుకోవాలన్నారు.

రాజ్యాంగ పరిరక్షణ కోరుతూ చేపట్టిన బైక్ ర్యాలీకు సీపీఐ నాయకులు పుట్టా అమ్మిరాజు, మందుల ముత్తయ్య, గండ్రావు శ్రీను, పతి రాజశేఖర్, కొం బత్తుల రవి కుమార్, మురళీకృష్ణ, పెన్మెత్స సత్యనారాయణరాజు, బొద్దాని రాజు, నమ్మి ప్రసాద్, కట్టుంగ శంకర్ నాయకత్వం వహించారు.

పశుబీమా పథకాన్ని వినియోగించుకోవాలి

పశు వైద్యాధికారి కె.కోటేశ్వరరావు

విశాలాంధ్ర-టి నరసాపురం: రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పశు భీమా పథకాన్ని నాటు, మేలుజాతి పశువులు కలిగిన రైతులు వినియోగించుకోవాలని మండల పశు వైద్యాధికారి కె కోటేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పశు భీమా పథకం ద్వారా ప్రభుత్వం రాయితీతో బీమా కంపెనీకి ప్రీమియం చెల్లించి, పాడిపశువులకు భీమా సౌకర్యం కల్పిస్తుందన్నారు. ఈ పథకంలో ఒక కుటుంబానికి 10 పశువుల వరకు భీమా చేయించుకోవచ్చని ఆయన తెలిపారు. పాడి ఆవులు, ఎద్దులకు రెండు నుంచి పది సంవత్సరాల వయస్సు, పాడి గేదెలకు ఖచ్చితంగా 3 సంవత్సరాల కాలం పరిమితికి బీమా చేయించాలని తెలిపారు. ఆవులు, గేదెలు, ఎద్దులు నాటు పశువులకు రూ 15 వేలు, మేలుజాతి పశువులకు రూ 30వేల నుండి రూ లక్ష రూపాయల వరకు భీమా చేయించుకోవచ్చని అన్నారు. దారిద్ర్య రేఖకు ఎగువ ఉన్న పాడి రైతులు 50 శాతం రూ 960 చెల్లించవలసి ఉంటుందని మిగిలిన మొత్తాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు. పశువు చనిపోయిన 15 రోజులలోపు భీమా సొమ్ము రైతు ఖాతాలకు చెల్లించబడుతుందని, ప్రతి రైతు ఈ పథకాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.

జ్యోతిరావుపూలే సేవలు మరువలేం

మాజీ ఎమ్మెల్యే వాసుబాబు

విశాలాంధ్ర - నిడమర్రు: ఆనాడు మహాత్మ జ్యోతిరావు పూలే చేసిన సేవలు మరుగులేమని బీసీలు అన్ని వర్గాలు కలిసికట్టుగా ఉండాలని జ్యోతిరావు పూలే అడుగుజాడల్లో నడవాలని ఉంగుటూరు మాజీ శాసనసభ్యులు పుప్పాల శ్రీనివాసరావు(వాసుబాబు) అన్నారు.శుక్రవారం మహాత్మ జ్యోతిరావు పూలే 199 వ జయంతి సందర్భంగా నిడమర్రు మండలం బువ్వనపల్లి లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యాలయం నందు ఘనంగా నిర్వహించారు. ఆయనతోపాటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ స్థాయి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

పెట్రోల్ బంక్ ప్రారంభం

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : మండలంలో కనకద్రిపురం (ఆరిపాటి దిబ్బలు) గ్రామ శివారు న ది.గవరవరం విశాల సహకార పరపతి సంఘం సొసైటీ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మాణించిన (హెచ్ పి) పెట్రోల్ బంక్ ను పోలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ప్రారంభించారు. గద్దమణుగు రవికుమార్, టిడిపి ఆర్గనైజింగ్ కమిటీ సభ్యురాలు గంగిరెడ్ల మేఘలాదేవి, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు తోట వీర వెంకట సత్యనారాయణ, పోలవరం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పారేపల్లి రామారావు, మాదేపల్లి శ్రీనివాస్, ఎస్ ఆర్ ఆర్. నరసింహ రాజు,సొసైటీ సెక్రటరీ రఘు, సూపర్వైజర్ జి. కనకమహాలక్ష్మి, మండలంలో ఉన్న అన్ని సొసైటీల సెక్రటరీ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీవాసవి ఇంజనీరింగ్ కళాశాలకు అదనపు సీట్లు

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం: శ్రీవాసవి ఇంజనీరింగ్ కళాశాలకు 2025-26 విద్యా సంవత్సరానకు సి ఎస్ సి,(ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్) ,ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ కోర్సు ఏ ఐ ఎం ఎల్ లలో ఒక్కొ దానికి అదనంగా 60 సీట్లు చొప్పున మొత్తం 120 సీట్లను అఖిల భారత సాంకేతిక విద్యా మండలి ఏఐసిటిఇ మంజూరు చేసినట్లు కళాశాల పాలక వర్గ అధ్యక్ష,కార్యదర్శులు గ్రంధి సత్యనారాయణ, చలంచర్ల సుబ్బారావులు శుక్రవారం విలేకర్ల సమావేశంలో తెలిపారు. ప్రస్తుతం ఉన్న సి ఎస్ సి.(ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్) 120 సీట్లను 180 కి.ఏ ఐ ఎం ఎల్ కోర్సులో ఉన్న 120 సీట్లను 180 కి పెంచడం జరిగిందన్నారు. పెరిగిన సీట్లతో బి.టెక్.లో సీట్ల సంఖ్య 1320 కి పెరగగా ఇ బి సీ రిజర్వేషన్ సీట్లతో కలిపి 1452 కు పెరిగినట్లు తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల పాలక వర్గ కోశాధికారి పేరూరి బాల కాశయ్య,టెక్నికల్ డైరెక్టర్ చక్కా అప్పారావు,ప్రిన్సిపాల్ డాక్టర్ రత్నకరరావు తదితరులు పాల్గొన్నారు.

మల్లికార్జునాచారి సేవలు ఆదర్శనీయం

సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య

విశాలాంధ్ర - జంగారెడ్డిగూడెం రూరల్: సీపీఐ సీనియర్ నాయకులు మల్లికార్జునా చారి సేవలు ఆదర్శనీయం అని సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య పేర్కొన్నారు. మండలంలోని లక్కవరం గ్రామంలో శుక్రవారం పార్టీ సీనియర్ నాయకులు గొల్లపల్లి మల్లికార్జునా చారి 8వ వర్ధంతి కార్యక్రమం కుటుంబ సభ్యుల మధ్య ఘనంగా నిర్వహించారు.మల్లికార్జున చారి చిత్రపటానికి కృష్ణ చైతన్య పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కృష్ణ చైతన్య మాట్లాడుతూ గొల్లపల్లి మల్లికార్జునాచారి ఉపాధ్యాయ వృత్తి నిర్వహిస్తూ సిపిఐ,కార్యకర్తగా ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కోసం అనేక పోరాటాలు చేశారని తెలిపారు. ఈసందర్భంగా మల్లికార్జున చారి సతీమణి కోటేశ్వరమ్మ తమకు గుర్తింపు ఇచ్చారనికృతజ్ఞతలు తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు,సీపీఐ జంగారెడ్డిగూడెం మండల కార్యదర్శి జంపన వెంకటరమణ రాజు,జిల్లా కార్యవర్గ సభ్యులు పుప్పాల కన్నబాబు,ఏఐటీయూసీ నాయకులు పల్లెం కిషోర్,పెనుగొండ నాగేశ్వరరావు, సిపిఐ కామవరపుకోట మండల కార్యదర్శి, టీవీఎస్ రాజు, బి.ఎన్ సాగర్, ఎస్ సత్యనారాయణ,జగన్నాథ కృష్ణ, చందా త్రిమూర్తులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూలే జయంతి

విశాలాంధ్ర - జంగారెడ్డిగూడెం: భారత మాత ముద్దు బిడ్డ బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతిని పురస్కరించుకుని శుక్రవారం జంగారెడ్డిగూడెంలో మహాత్మా జ్యోతిరావ్ పూలే విగ్రహానికి ఏపీ మునిసిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) జిల్లా అధ్యక్షులు కూనపాముల విఘ్నేష్ ఆధ్వర్యంలో పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. జంగారెడ్డిగూడెం పురపాలక సంఘం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి బొక్క శ్రీను,యడ్లపల్లి ప్రసాద్ పాల్గొన్నారు.

16న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

విశాలాంధ్ర - చింతలపూడి : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల విద్యార్థులు, నిరుద్యోగ యువతకు ఒక అరుదైన ఉద్యోగ అవకాశాన్ని అందించేందుకు చింతలపూడి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మెగా ఉద్యోగ మేళా నిర్వహించబడుతోంది.ఈ నెల 16వ తేదీ బుధవారం రోజున ఈ కార్యక్రమం జరగనుంది. ఈ ఉద్యోగ మేళా స్థానిక ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్, చింతలపూడి నియోజకవర్గం ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల చింతలపూడి, ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఏలూరు జిల్లా, జిల్లా ఉపాధి కార్యాలయం, ఏలూరు సంయుక్తంగా నిర్వహించ నున్నాయి.ఈ ఉద్యోగ మేళాలో 15కి పైగా జాతీయ,బహుళ జాతీయ సంస్థలు పాల్గొననున్నాయి. నిరుద్యోగ యువతీ, యువకులు ఈ అవకాశం వినియోగించుకోవాలని చింతలపూడి ఎమ్మెల్యే , కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.శ్రీనివాసరావు సంయుక్తంగా ఒక ప్రకటన జారీచేశారు.

ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు: ఎంపీ పుట్టా మహేష్

విశాలాంధ్ర -ఏలూరు : తన పుట్టినరోజు సందర్భంగా సామాజిక మాధ్యమాల ద్వారా, నేరుగా ఫోన్ చేసి, ఇతరత్రా మార్గాల్లో శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాలు, మండల, నియోజకవర్గ కేంద్రాల్లో ఎమ్మెల్యేలు, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తన పుట్టినరోజు వేడుకలు నిర్వహించడంతో పాటు సామాజిక సేవ కార్యక్రమాలను విరివిగా చేపట్టడం తనకు ఎంతో సంతోషం కలిగించిందని ఎంపీ మహేష్ కుమార్ తెలిపారు. ప్రతి ఒక్కరికి పేరు పేరునా ఏలూరు ఎంపీ మహేష్ కుమార్ మరోసారి ధన్యవాదాలు తెలిపారు.

జ్యోతిరావు పూలే చిరస్మరణీయుడు

విశాలాంధ్ర -భీమవరం: సమాజంలో అసమా నతలను వెళ్లగొట్టాలని నిమ్న జాతుల్లో జ్యోతులు వెలిగించిన జ్యోతిరావు పూలే చిరస్మరణీయుడని ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్య మండలి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సీతారాం ప్రసాద్ అన్నారు. జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమాన్ని ప్రభుత్వ ఉద్యోగుల విశ్రాంతి భవనంలో ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారామ ప్రసాద్ మాట్లాడుతూ తర తరాల అంధకారం ,కులాల మధ్య కుమ్ము లాటలు సమాజాన్ని పట్టిపీడుస్తున్న చీకటి రోజుల్లో ఆయన చదువుకోవడమే కాకుండా పదిమందికి చదువు నేర్పి గొప్ప మహాత్ముడుగా నిలిచిన చిరస్మరణీయుడని కొనియాడారు. సమాజానికి ఎనలేని సేవ చేసినటువంటి జ్యోతిరావు పూలే చరిత్ర మర్చిపోదని నివాళులర్పించారు. ప్రజానాట్య మండలి నాయకుడు చాంద్ భాషా మాట్లాడుతూ జ్యోతిరావు పూలే పెత్తందారి వర్గాలను వ్యతిరేకించి నప్పటికీ వారిలో కూడా సామాజిక స్పృహ కల్పించారని ఆయన అన్నారు. ఎందరో జ్యోతిరావు పూలేకు చదువును వ్యతిరేకించినప్పటికీ స్వ శక్తితో ఎదిగిన వ్యక్తిని ఆయన చదువు నేర్పుకుంటూ ఎందరో బహుజనులకు పేద వర్గాలకు చదువు నేర్పారని భాష అన్నారు. ఫార్వర్డ్ బ్లాక్ నాయకులు దండు శ్రీనివాసరాజు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే గొప్ప వ్యక్తిని అటువంటి వ్యక్తిని మర్చి పోలేమని నివాళులర్పించారు. ముందుగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. భీమవరం అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ఎస్ఎన్ పాల్, ఏ.యు.భాస్కరరావు, టి.సూర్య నారాయణ, కే.చంద్రరావు ,ముత్యాలరావు, వెంకటేశ్వరరావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

పూలే ఆశయ సాధనకు కృషి చేయాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు

విశాలాంధ్ర-తణుకు: కుల,మత వివక్షతలకు వ్యతిరేకంగా అంటరానితనం, మహిళల అణచివేత, సామాజిక అసమానతలు దేశంలో పేరుకుపోయిన సాంఘీక దురాచారాలన్నింటినీ రూపుమాపడానికి 175 ఏళ్ళకు ముందే ఉద్యమించిన తొలి సంఘసంస్కర్త, గొప్ప సామాజిక విప్లవవాది మహాత్మా జ్యోతిరావు పూలే జీవితం అందరికీ ఆదర్శం కావాలని ఆయన ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు కోరారు. జ్యోతిరావు పూలే 198 వ జయంతి సందర్భంగా సీపీఐ ఆధ్వర్యంలో శుక్రవారం తణుకులో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భీమారావు మాట్లాడుతూ సామాజిక చైతన్య సాధన దిశగానే సమాజం అభివృద్ధి చెందుతుందని బలంగా నమ్మిన పూలే చాతుర్వర్ణ వ్యవస్థ నిర్మూలనకు, సామాజిక దురాచారాలకు వ్యతిరేకంగా జీవితాంతం పోరాడారని కొనియాడారు. సీపీఐ తణుకు పట్టణ కార్యదర్శి బొద్దాని నాగరాజు, ఏపీ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సికిలే పుష్పకుమారి సీపీఐ నాయకులు కట్టుంగ శంకర్,బొద్దాని మురళీకృష్ణ, పుట్టా అమ్మిరాజు, కొంబత్తుల రవికుమార్, పతి రాజశేఖర్, పెన్మెత్స సత్యనారాయణరాజు, మందుల ముత్తయ్య తదితరులు జ్యోతిరావ్ పూలేకు నివాళులర్పించారు.

రీసర్వేను కేంద్ర బృందం తనిఖీ

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం: మున్సి పాలిటీలో పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టిన ల్యాండ్ రికార్డ్స్ కంప్యూటరీకరణ రీసర్వే ను కేంద్ర బృందం సభ్యులు కునాల్ సత్యార్థి, ఐ . ఎఫ్ ఎస్ సంయుక్త కార్యదర్శి, డిపార్టుమెంట్ ఆఫ్ ల్యాండ్ రిసోర్సెస్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, నిరంజన్ కుమార్ సుధాన్షు, డైరెక్టర్ జనరల్, యశదా ,పూణే క్షుణ్ణంగా పరిశీలించారు. స్థానిక 23వ వార్డులో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో కేంద్ర కమిటీ సభ్యులు ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు. సర్వేతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సర్వే మ్యాప్ లో ఉన్న భూభాగాలను గుర్తించి వాటి నెంబర్లతో డాక్యుమెంట్స్ పరిశీలించారు. అనంత రం రూరల్ మండలం నవాబుపాలెం కు సర్వే రికార్డుల పరిశీలన నిమిత్తం బయలుదేరి వెళ్లారు. ముందుగా రీసర్వే ప్రాజెక్ట్ - ల్యాండ్ రికార్డ్స్ కంప్యూటీకరణ లో భాగంగా నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, తాడేపల్లిగూడెంలో కునాల్ సత్యార్థి, ఐ.ఎఫ్.ఎస్ సంయుక్త కార్యదర్శి, డిపార్ట్మెంట్ ఆఫ్ ల్యాండ్ రిసోర్సెస్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, నిరంజన్ కుమార్ సుధాన్షు, డైరెక్టర్ జనరల్, యశదా ,పూణే అధ్యక్షతన జరిగిన రివ్యూ కమిటీ సమావేశానికి ముఖ్య అతిధిగా ప్రభుత్వ విప్, శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు. అదనపు డైరెక్టర్, సర్వే సెటిల్మెంట్ మరియు ల్యాండ్ రికార్డ్స్ ఆర్ గోవిందరావు ,జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ రెడ్డి, డైరెక్టర్, టౌన్ మరియు కంట్రీ ప్లానింగ్, ఆర్ జె విద్యుల్లత తాడేపల్లిగూడెం రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ కె..కౌసర్ భాను, మునిసిపల్ కమీషనర్ ఎం .ఏసుబాబు అధికారులు పాల్గొన్నారు.

పిప్పరలో జ్యోతిరావు పూలే జయంతి

విశాలాంధ్ర - గణపవరం: మహాత్మ జ్యోతిరావు పూలే ప్రతి ఒక్కరు ఆయన అడుగ జాడల్లో నడవాలని టీడీపీ గణపవరం మండల పార్టీ అధ్యక్షులు రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ ఇందుకూరి రామకృష్ణంరాజు అన్నారు.గణపవరం మండలం పిప్పర గ్రామంలో మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు మాజీ సర్పంచ్ కొప్పిశెట్టి ఏసు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పిప్పర గ్రామ పంచాయితీ ఆవరణలో ఉన్న పూలే విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి గాలి ఏసుబాబు, డి బాలాజీ,ఏ అన్నవరం, ఎస్ నాగయ్య, ఐ సుబ్బరాజు, కే సుబ్బారావు, జె సూరిబాబు, డి మురళి,ఫణి, ఆర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, Bhupathiraju Rajyalakshmi, W/o Bhupathiraju Venkata Bangara Raju, resident address 27-4-14/3, Flat No.202, Royal Avenue Apartment, Bhimavaram, WG Dist, AP-534202. I have changed my name from Bhupatiraju Rajyalakshmi (old name) to Bhupathiraju Rajya lakshmi (new name). hence after all my documents and correspondence will be continue with my new name Bhupathiraju Rajyalakshmi.

CHANGE OF NAME

I, GADIRAJU VENKATA SUBBARAJU, C/o GADIRAJU TRINADHA RAJU of D.No.7-2-26, Flat No.302, Brudhavan Residency, Park Road, Narasayya Agraharam, Bhimavaram, West Godavari Dist, AP-534201, changing my name GADHIRAJU VENKATA SUBBARAJU (Old Name) to GADIRAJU VENKATA SUBBARAJU (NEW NAME) Hence forth Iam being called as GADIRAJU VENKATA SUBBARAJU (New Name) for all purposes

CHANGE OF NAME

I, GADIRAJU BHAGYALAKSHMI PADMAVATHI, C/o GADIRAJU VENKATA SUBBARAJU of D.No.7-2-26, Flat No. 302, Brudhavan Residency, Park Road, Narasayya Agraharam, Bhimavaram, West Godavari Dist, AP-534201, changing my name GADHIRAJU BHAGYA LAKSHMI (Old Name)to GADIRAJU BHAGYALAKSHMI PADMAVATHI (NEW NAME) Hence forth Iam being called as GADIRAJU BHAGYALAKSHMI PADMAVATHI (New Name) for all purposes

CHANGE OF NAME

I, Ogirala Rayudu, S/o. Ogirala Venkanna, Resident Address 10-45/-, Rayuduvanigudem, Near Ramalayam, Yendagandi, Undi Mandal, W.G.Dist, AP-534186. I have changed my name from OGIRALA RAMUDU (Old Name) to OGIRALA RAYUDU (New Name). Hence after all my documents and correspondence will be continue with my new name OGIRALA RAYUDU.

సీఎం చంద్రబాబుకు అభినందనలు

ఈవోపీఆర్డీ జే.ఎం రత్నకుమార్

విశాలాంధ్ర-లింగపాలెం: మండల పంచాయతీ విస్తరణ అధికారులు చేస్తున్న సేవలను గుర్తించిన సీఎం చంద్రబాబు, పంచాయతీరాజ్ మంత్రి పవన్ కళ్యాణ్, పంచాయతీరాజ్ ఉన్నతాధికారులు ఈవో.పి.ఆర్.డిలను డిప్యూటీ ఎంపీడీవోలుగా గుర్తించటం అభినందనీయమని లింగపాలెం ఈవోపీఆర్డీ జే.ఎం రత్నకుమార్ అన్నారు. మండల పంచాయతీ విస్తరణ అధికారులుగా తాము చేస్తున్న సేవలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిందని సంతోషం వ్యక్తం చేశారు.తమ సేవలకు గుర్తింపుగా డిప్యూటీ ఎంపీడీవోలుగా చేసిన ఘనత చంద్రబాబుకే ఉంటుందని అన్నారు.

చింతలపూడి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా

ఎమ్మెల్యేకి సీఎం చంద్రబాబు హామీ

విశాలాంధ్ర లింగపాలెం: సీఎం చంద్రబాబు ఆగిరిపల్లి పర్యటనకు వచ్చిన సందర్భంగా చింతలపూడి ఎమ్మెల్యే సొంగా. రోషన్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా సీఎం నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఎమ్మెల్యేని అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే అభివృద్ధి పనులపై ఇచ్చిన సమాధానంతో సీఎం సంతృప్తి చెందారు. నియోజకవర్గంలో చేయాల్సిన అభివృద్ధిపై మరింత సహకారం కావాలని ఎమ్మెల్యే సీఎం దృష్టికి తీసుకు వెళ్లగా సానుకూలంగా స్పందించిన సీఎం నియోజకవర్గ అభివృద్ధికి పూర్తిగా సహకరిస్తానని హామీ ఇచ్చారు.దీంతో ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు.సీఎంను ఎమ్మెల్యే కలిసినపుడు మంత్రి పార్థసారథి ఉన్నారు.

గ్రామాల్లో పోషణ, పక్వాడ

విశాలాంధ్ర- పాలకోడేరు: పాలకోడేరు మండలం లోని అన్ని అంగన్వాడి కేంద్రాలలో ఏప్రిల్ 8 నుండి 22 వరకు పోషణ, పక్వాడ కార్యక్రమాలలో భాగంగా ప్రతిరోజు ఒక్కొక్క కార్యక్రమం గురించి లబ్ధిదారులు అందరికి అవగాహన కార్యక్రమం అంగన్వాడి సిబ్బంది కల్పిస్తున్నారు. దానిలో భాగంగా శుక్రవారం మండలంలోని వేంద్ర, కొండేపూడి, పాలకోడేరు, శృంగ వృక్షం, మోగల్లు గ్రామాలలో కిశోర బాలికలు మరియు గర్భవతులకు రక్తహీనత నివారించడానికి తీసుకోవాల్సిన ఆహారం గురించి అవగాహన కల్పించారు ఆకివీడు ప్రాజెక్టు సిడిపిఒ వాణి విజయరత్నం ఐసిడిఎస్ సూపర్వైజర్లు పార్వతీ, సూర్యకుమారి, అంగన్వాడి కార్యకర్తలు , కిశోర బాలికలు పాల్గొన్నారు.

జూనియర్ సివిల్ జడ్జి పరీక్షలకు మాక్ టెస్ట్

విశాలాంధ్ర -భీమవరం: న్యాయమూర్తులుగా సమాజానికి మంచి సేవలందించాలని, న్యాయ వ్యవస్థకు మరింత ప్రతిష్ట పెంచాలని డిఎన్నార్ న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రఘురామ్ అన్నారు. ఈ నెల 19న జరుగనున్న జూనియర్ సివిల్ జడ్జి పరీక్షలకు సిద్ధపడుతున్న న్యాయ కళాశాల ఫైనల్ విద్యార్థులకు, యువ న్యాయవాదులకు శుక్రవారం కళాశాలలో ఐఎఎల్, బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మాక్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాక్ టెస్ట్ లో అత్యధిక మార్కులు పొందిన ఎన్.సౌజన్య, ఎం.స్వాతి, ఎం.శరణ్యలకు బహుమతులు అందజేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలేటి న్యూటన్, జనరల్ సెక్రెటరీ కడప ప్రసన్నకుమార్, జాయింట్ సెక్రెటరీ సత్తిబాబు,కళాశాల అధ్యాపకులు చెల్లబోయిన రంగారావు, ఎం.భాస్కర్‌రావు, ఎం. చిత్రబాను, ఎం.కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీదేవి ఫర్నిచర్ షోరూం ప్రారంభం

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : శ్రీదేవి ఫర్నిచర్ షోరూమ్ ను శుక్రవారం పోలవరం నియోజకవర్గం వైయస్సార్ పార్టీ మాజీ శాసనసభ్యులు తెల్లం బాలరాజు, ఆయన సతీమణి రాజ్యలక్ష్మితో కలసి ప్రారంభించారు. వైయస్సార్ పార్టీ నాయకులు నూకాల రాము టింబర్ డిపో, ఫర్నిచర్ వర్క్స్, సైజ్ డిపో ఏర్పాటు చేయడంతో ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెల్లం బాలరాజు రాజ్యలక్ష్మి లు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ తమ ఫర్నిచర్ షోరూమ్ వద్ద నాణ్యమైన కలపతో వివిధ రకాల డబల్ కాట్ మంచాలు, డైనింగ్ టేబుల్స్, కుర్చీలు, సోఫా సెట్లు, ది వాన్ కట్స్, ఇంటి తలుపులు, కిటికీ తలుపులు, సింహద్వారాలు తయారుచేసి ఇవ్వడం జరుగుతాదని తెలిపారు. ఎంపీపీ గంజి మల రామారావు, వైయస్సార్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మలపల్లి గంగరాజు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఏలేటి చంద్రరావు, రాజవరం గ్రామపంచాయతీ సర్పంచ్ చిన్న తుక్కయ్య, బోడి గూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ గద్దియ్య, మట్టా సత్తిపండు, ఇళ్ల భాస్కరరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మంగన్న ఆశయ సాధనకు కృషి చేయాలి

సీపీఐ పట్టణ కార్యదర్శి మండల నాగేశ్వరరావు

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం : పోరాటాల పురిటిగడ్డ, దండగర్ర ముద్దు బిడ్డ బొరుసు మంగన్న ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని సీపీఐ జిల్లా సమితి సభ్యులు మండల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు.బొరుసు మంగన్న 75వ వర్ధంతిని తాడేపల్లిగూడెం మండలం దండగర్రలో బొరుసు మంగన్న స్థూపం వద్ద సిపిఐ, బొరుసు కుటుంబ సభ్యులు, గ్రామస్థులు నిర్వహించి విప్లవ జోహార్లు అర్పించారు.ఈ సందర్భంగా మండల నాగేశ్వరరావు మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం,దున్నేవాడిదే భూమి,ధనిక పేద తారతమ్యం లేని సమ సమాజ నిర్మాణం కోసం ఆవిర్భవించిన సీపీ ఐ సిద్ధాంతాలకు ఆకర్షితుడయిన బొరుసు మంగన్న ఎన్నో భూ పోరాటాల్లో పాల్గొన్నారని గుర్తు చేశారు. చంద్ర రాజేశ్వరరావు, పుచ్చలపల్లి సుందరయ్య, వంటి కమ్యూనిస్టు అగ్రనేతలు కూడా దండగర్రలో ఆశ్రయం పొందారని ఆయన తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చాక కమ్యూనిస్టులపై నిర్బంధకాండ కొనసాగిందని ఆనేపధ్యంలో పోలీసులు బొరుసు మంగన్నను కాల్చి చంపారని ఆయన పోరాట పటిమ నేటి యువకు స్ఫూర్తిదాయకం కావాలని మండల నాగేశ్వరరావు అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ గ్రామ కార్యదర్శి కర్రి సోమేశ్వరరావు, మహిళా సమాఖ్య నాయకులు వడ్డాది మేరి, నాగరాజు నాగలక్ష్మి,నేరిని మురళి,బందెల తాతయ్య,ఎడ్లపల్లి వెంకట్రావు, ఎడ్లపల్లి సత్యనారాయణ,పిండి కరుణాకర్,మద్ది సోమేశ్వరరావు, మద్ది సుబ్బారావు, గిద్దా బాబి,గాలి రమేష్,పెరుమాళ్ పాల్గొన్నారు.

ఏలూరు అభివృద్ధికి సహకరించండి

సీఎం చంద్రబాబుకి ఎంపీ మహేష్ విజ్ఞప్తి

విశాలాంధ్ర -ఏలూరు/ఆగిరిపల్లి : ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి సహకరించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఏలూరు జిల్లా ఆగిరిపల్లిలో జీరో పావర్టీ- పీ4 ప్రారంభోత్సవ ప్రజావేదిక కార్యక్రమంలో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో పరిశ్రమలు నెలకొల్పేందుకు అవసరమైన అన్ని వనరులు అందుబాటులో ఉన్నాయని, భూముల ధర ఎక్కువగా ఉండటం వల్ల పారిశ్రామిక వేత్తలు ముందుకు రావడం లేదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన భూములను కేటాయించేందుకు ప్రభుత్వం సహకరించాలని ఎంపీ మహేష్ కోరారు. పరిశ్రమలు ఏర్పాటు చేయడం ద్వారా యువతకు స్థానికంగానే ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి అవకాశం ఉందని ఎంపీ తెలిపారు. అలాగే సాగు, తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని సీఎం నారా చంద్రబాబు నాయుడుకి విన్నవించారు. ఎక్కడో వ్యాపారం చేసుకుంటున్న తన తండ్రి పుట్టా సుధాకర్ యాదవ్ ని టీటీడీ చైర్మన్ చేసిన ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతుందనీ కొనియాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుదుని ఆదర్శంగా తీసుకున్న యువనేత నారా లోకేష్ రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 నెలల వ్యవధిలోనే 4 లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టే పరిశ్రమలు రాష్ట్రాన్ని తీసుకొచ్చారని ఎంపీ మహేష్ పేర్కొన్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని స్పష్టం చేశారు. అలాగే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు గతంలో టన్ను 13 వేలు ఉన్న పామాయిల్ గిట్టుబాటు ధర ప్రస్తుతం 21 వేలకు తీసుకువచ్చామని వెల్లడించారు. రాష్ట్రంలో ఒకవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమం అమలు జరుగుతున్నాయంటే ఎన్డీఏ కూటమిలో ముఖ్యమంత్రి చంద్ర బాబుతోనే సాధ్యపడిందని ఎంపీ మహేష్ కుమార్ తెలిపారు.

వక్ఫ్ సవరణ బిల్లును తక్షణమే ఉపసంహరించాలి

విశాలాంధ్ర-ఏలూరు: వక్ఫ్ సవరణ బిల్లును తక్షణమే ఉపసంహరించాలని సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య,రాష్ట్ర సమితి సభ్యులు బండి వెంకటేశ్వరరావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వక్ఫ్ చట్ట సవరణ బిల్లును ఉపసంహరించాలని కోరుతూ ఏలూరులో నగరంలో ముస్లిం సమైక్య వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహించారు.స్థానిక పాత బస్టాండ్‌లోని కర్బలా మైదానంలో ప్రారంభమైన ర్యాలీ,రామచంద్రరావు పేట, కోర్టు సెంటర్,ఫైర్ స్టేషన్ సెంటర్ వరకు కొనసాగింది. వక్ఫ్ సవరణ బిల్లు ఉపసంహరించాలని కోరుతూ నగరంలో నిర్వహించిన ర్యాలీకి సిపిఐ పూర్తి సంఘీభావం తెలిపింది.ఈ సందర్భంగా సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య,రాష్ట్ర సమితి సభ్యులు బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వక్ఫ్ సవరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని,ముస్లింల హక్కులను రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు.ఈ చట్టం వలన ముస్లిం హక్కులకు భంగం ఏర్పడుతుందని విమర్శించారు.వక్ఫ్ చట్టం వలన తన ఆస్తులపై అధికారాన్ని, నియంత్రణని కోల్పోతుందని పేర్కొన్నారు. హిందుత్వ ఎజెండాలోని భాగమే వక్ఫ్ చట్టం సవరణలు అని విమర్శించారు. ఈ సవరణలు మత విద్వేషాలను రగిలించే విధంగా ఉన్నాయని మండిపడ్డారు.కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఈ బిల్లును ఉపసంహరించాలని డిమాండ్ చేశారు.ఈ ర్యాలీలో జేఏసీ కన్వీనర్ హఫీజ్ ఇలియాజ్, అంజుమన్ అధ్యక్షుడు ఎండి.జబీవు ల్లా, జమాత్ ఇస్లాం అధ్యక్షులు ఇబ్రహీం నహీముల్లా, రియాజ్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పుప్పాల కన్నబాబు, సిపిఐ ఏలూరు ఏరియా కమిటీ సభ్యులు మాపూరి విజయ,గొర్లి స్వాతి, పాల్గొన్నారు.

దొంగను దేహశుద్ధి చేసిన గ్రామస్తులు

విశాలాంధ్ర- పాలకోడేరు : దొంగతనానికి పాల్పడిన వ్యక్తిని పట్టుకుని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించిన ఘటన పాలకోడేరు మండలం పెన్నాడ గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన సిగడం గణేష్ ఇంట్లో ఎవరు లేని సమయంలో ఒక అపరిచిత వ్యక్తి ప్రవేశించి చోరీకి ప్రయత్నిస్తుండగా స్థానికులు అప్రమత్తమై చోరీకి ప్రయత్నిస్తున్న వ్యక్తిని పట్టుకుని దేహశుద్ధి చేసి పాలకోడేరు పోలీసులకు అప్పగించారు. పాలకోడేరు ఎస్సై మంతెన రవి వర్మ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

చేబ్రోలు కిరణ్ అరెస్టు పట్ల హర్షం

విశాలాంధ్ర-తణుకు: చేబ్రోలు కిరణ్ పై తక్షణ చర్యలు చేపట్టిన తెలుగుదేశం పార్టీ నాయకుల నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని శాసనమండలి సభ్యులు వంక రవీంద్రనాథ్ శుక్రవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సతీమణి పై జుగుప్సాకరంగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వెంటనే అతనిని పార్టీ నుండి సస్పెండ్ చేయడం, అరెస్ట్ చేయడం మంచి పరిణామమని పేర్కొన్నారు.

సమాచార హక్కుపై అవగాహన

విశాలాంధ్ర- పాలకోడేరు : జిల్లా కలెక్టర్, మరియు కమీషనర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార కమీషన్ ఆదేశానుసారం భీమవరం డివిజన్, పాలకోడేరు మండలం తహశీల్దారు కార్యాలయంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు పాలకోడేరు మండలంలోని పౌరులు, ఆర్.టి.ఐ. యాక్టివిస్ట్ లకు సమాచార హక్కు చట్టం - 2005 పై అవగాహన సదస్సు మండల తహసీల్దార్ ఎన్. భారతీ విజయలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రతి ఒక్క పౌరుడు సమాచార హక్కుచట్టంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత రెవెన్యూ సిబ్బంది, పౌరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ

విశాలాంధ్ర -భీమవరం: రాష్ట్ర ఆహార కమీషన్ సభ్యులు జి.దేవి పశ్చిమ గోదావరి జిల్లాలో విస్తృత పర్యటన చేసి జిల్లాలోని స్కూల్స్ లో మధ్యాన్న భోజన పథకం అమలు, అంగన్వాడీ కేంద్రాలను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె ఎస్సీ, బీసీ గురుకుల హాస్టల్స్ లో విద్యార్థులకు అందించే భోజనం, వసతులను, రేషన్ షాప్స్, ఎండియు, ఎంఎల్ఎస్ పాయింట్స్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఎనుగొండలోని సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు అందించే భోజనం,వసతి ఏర్పాట్లు పరిశీలించారు.

కారు-లారీ ఢీ:ముగ్గురికి గాయాలు

విశాలాంధ్ర - ఉంగుటూరు : ఉంగుటూరు మండలం నాచుగుంట జాతీయ రహదారి వద్ద శుక్రవారం రోడ్డు ప్రమాదం జరిగింది. పాలకొల్లు నుంచి ఏలూరు వైపు వెళ్తున్న కారును నాచుగుంట వద్ద యూటర్న్ తీసుకుంటున్న లారీ ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో కారులో ఉన్న పెళ్లికొడుకుతో పాటు మరో ఇద్దరికి గాయాలు అయ్యాయి. హైవే అంబులెన్స్‌లో తాడేపల్లిగూడెం ఆసుపత్రికి తరలించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. ట్రాఫిక్ సమస్య లేకుండా హైవే సిబ్బంది నియంత్రించారు.

15 నుంచి సముద్రంలో వేట నిషేధం

విశాలాంధ్ర -భీమవరం : ప్రభుత్వ ఉత్తర్వులు అనుసరించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రాదేశిక సముద్ర జలాల్లో అన్ని రకాల చేపల వేటను ఈ నెల 15వ తేదీ నుండి జూన్ 14వ తేదీ వరకు నిషేధించబడిందని జిల్లా మత్స్య శాఖాధికారి ఆర్.వి.ఎస్.ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సముద్ర జలాల్లో వివిధ రకాల చేప, రొయ్య, మత్స్య, జాతులు సంతానోత్పత్తి కాలము అయినందున ఈ కాలములో తల్లి చేపల, రొయ్యల సంపదను (బ్రీడర్స్‌ను) సంరక్షించడం వాటి సంతతిని ప్రోత్సాహించడం ద్వారా మత్స్య అభివృద్ధిని, సుస్థిరతను సాధించడానికి నిషేధ ఉత్తర్వులను అనుసరించి సముద్ర జలాల్లో మెకనైజ్డ్, మోటారు పడవలలో ఏ రకమైన చేపల వేట చేయకుండా సహకరించాలని బొట్ల యాజమానులను, మత్స్య కారులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

సాక్షి పై అక్రమ కేసును ఉపసంహరించుకోవాలి

- పత్రికలపై ఆంక్షలు ప్రజాస్వామ్యానికి చెంపపెట్టు
- అక్రమ కేసుకు నిరసనగా మండల ప్రెస్ క్లబ్ తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేత

విశాలాంధ్ర - ఆలమూరు : ఆంధ్రప్రదేశ్ సాక్షి మీడియా ఎడిటర్ ఆర్ ధనుంజయ్ రెడ్డి పై రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా నమోదు చేసిన కేసును సత్వరమే ఉప సంహరించుకోవాలని ఆలమూరు ప్రెస్ క్లబ్ డిమాండ్ చేసింది. సాక్షి ఎడిటర్ ధనుంజయ్‌రెడ్డిపై నమోదు చేసిన అక్రమ కేసును ఎత్తి వేయాలని కోరుతూ శుక్రవారం తహసీల్దార్ కేజే ప్రకాష్ బాబుకు ప్రెస్ క్లబ్ సభ్యులు వినతిపత్రం అందజేసారు. మీడియా ప్రతి నిధులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం సమంజసంకాదన్నారు. నిజాలను నిర్భయాలను ప్రచురిస్తూ, వాస్తవాలను వెలుగులోకి తీసుకువస్తున్న సాక్షి పై ప్రభుత్వానికి అక్కసు తగదన్నారు. ఈ మేరకు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ప్రెస్ క్లబ్ సభ్యులు అందజేసారు. తహసీల్దార్ సానుకూ లంగా స్పందించారు. కార్యక్రమంలో ఆంధ్రప్రభ లంకలపల్లి ఫణి చౌదరి, ఎస్ఎల్టి జీవి రాజునిగా శ్రీనివాస్, ఏసిటీ ముద్రా మణిరాజు, విశాలాంధ్ర కె.పూర్ణరెడ్డి, టీవీ49 చిట్టికుమార్, తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రీయ విద్యా విధానంపై పోరాడుదాం

విశాలాంధ్ర - జగ్గంపేట : శాస్త్రీయ విద్యా విధానానికి పోరాడదామని పీడీఎస్‌యు రాష్ట్ర కన్వీనర్ కడితి సతీష్ పిలుపునిచ్చారు. మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా శుక్రవారం ప్రగతిశీల ప్రజా స్వామ్య విద్యార్థి సంఘం (విజృంభణ) ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద ఉన్న పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ సుప్రసిద్ధ భారతీయ సామాజిక కార్యకర్త, ఆలోచన పరుడు, కుల వ్యతిరేక సంఘసంస్కర్త పూలే అని కొనియాడారు. ఆ మహనీయుల స్ఫూర్తితో వాళ్ళ ఆలోచన విధానా లను ముందుకు తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

వరి కోతలు ముమ్మరం

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి మండలంలో దాళ్వా వరి కోతలు ముమ్మరంగా కొనసాగు తున్నాయి. మండలం లో కురుకూరు త్యాజం పూడి ఎర్నగూడెం దుద్దుకూరు గౌరీపట్నం కృష్ణంపాలెం గ్రామా లలో వరి కోతలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ముఖ్య ంగా వరి కోత యంత్రాలతో కొనసాగిస్తున్నారు దేవరపల్లి మండలంలో 7200 ఎకరాలలో దాల్వా ఓరి పంట ఉందని మండల వ్యవసాయ అధికారి విజయ్ తెలిపారు. ముఖ్యంగా 11 21 పి ఆర్ 126 రకాలు కోతలు కోస్తున్నారని దిగుబడి కూడా ఆశాజనకంగా ఉందని తెలిపారు. రైతు లకు ధాన్యం అమ్మిన 24 గంటలలో రైతుల అకౌంట్లో సొమ్ము జమ అవుతుందని తెలిపారు. గత రెండు రోజుల నుండి అకాల వర్షాలు పడటం వలన రైతులు ధాన్యాన్ని బరకాలు కప్పి ఉంచాలని సూచిం చారు. తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన రైతులకు సూచించారు.

బాలదుర్గమ్మ ఆలయంలో తులాభారం

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవర పల్లి బాలదుర్గమ్మ ఆలయంలో శుక్రవారం తులాభార కార్యక్ర మం అంగరంగ వైభవంగా జరిగింది. కొవ్వూరు మండలం కుమార దేవం గ్రామానికి చెందిన దాసరి దుర్గ వినోద్ కుమార్ లక్ష్మీదేవి దంపతుల కుమారుడు జోషిత్ శ్రీరామ్‌కు కుమార్తె జస్విక్‌కు పట్టిక బెల్లంతో తులాభారాలు నిర్వహిం చారు. అంతకుముందు బాల దుర్గమ్మ అమ్మవారికి ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమ ంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పైడికొండల సత్యనారాయణ కోశాధికారి కామిశెట్టి దుర్గారావు, కమిటీ సభ్యులు అప్పారావు, పిన్న మణి వెంకటకృష్ణ, పాల్గొన్నారు.

సమన్వయంతోనే అభివృద్ధి సాధ్యం

ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ

విశాలాంధ్ర-సీతానగరం: నాయకులు, అధికారులు సమన్వ యంతోనే మండల అభివృద్ధి సాధ్యం అని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాల యంలో శుక్రవారం ఎంపిడిఓ ఎమ్ భారతి ఆధ్వర్యంలో రాజానగరం నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ముఖ్య అతిథిగా రివ్యూ సమావేశం నిర్వహించారు. దీనిలో భాగంగా ముందుగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ కొత్తగా అన్ని గ్రామాలలో సీసీ రోడ్లు, మేజర్ డ్రైన్లు 3, 2 అడుగులు చిన్న చిన్న వీధుల్లో అడుగు డ్రైన్స్ ఉన్నాయి. ఈ డ్రైన్స్ అన్ని కూడా డి పి అర్ తయారుచేసి గ్రామాల వారీగా నాకు అందించాలని సెక్రటరీలను ఆదేశించారు. అలాగే మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో పుంత రోడ్ల మీద కూడా నాకు వివరాలు కావాలన్నారు. విద్యుత్ శాఖ వారు గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు ఎక్కడెక్కడ దెబ్బతిన్నాయో, పాత వాటిని తీసి కొత్తవి ఎక్కడెక్కడ వేయాలో పూర్తి వివరాలు అందించాల న్నారు. అధికారులు, నాయకులు సమన్వయంతో కలిసి కట్టుగా పని చేసి మండలాని అభివృద్ధి పథంలో నడుపుదాం అని అన్నారు. ఎకడైన కూటమి పార్టీల్లో ఏ నాయకులతో అయినా సమస్యలు వస్తే నేరుగా నా దృష్టికి తీసుకొని రావాలని తద్వారా ఆ సమ స్యను పరిష్కారం చేద్దామన్నారు. తహశీల్దార్ ఏ శ్రీనివాస్, ఈ ఓ పి ఆర్డి మూర్తి, టీడీపీ నాయకులు చిట్టూరి రంగారావు, గద్దె సురేష్, జనసేన నాయ కులు విజయ్ శంకర్, మట్టా వెంకటేశ్వరరావు, మాజీ డీఎస్పీ కదలి వెంకటేశ్వరరావు, కార్యదర్శులు, వెల్ఫేర్ అసిటెంట్లు, మండల అధికారులు, కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నిధుల వ్యయంతో లైబ్రరీ శంకుస్థాపన : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - అనపర్తి : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ తొమ్మిది నెలల కాలంలో సుమారు రూ.95 కోట్ల వ్యయంతో పనులు చేపట్టి నియోజకవర్గాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లడం జరుగు తుందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్ర వారం స్థానిక ఎస్ డివిజెడ్పిగర్ల్స్ హైస్కూల్లో నిధులు 15 లక్షలతో నిర్మించిన కెమిస్ట్రీ ల్యాబ్ ప్రారంభించి, రూ. 23 లక్షలతో నిర్మించే లైబ్రరీకి శంకుస్థాపన, రూ. ఐదు లక్షలతో అభివృద్ధి చేసిన లాంగ్ జంప్, కోకో కోర్టు ఎమ్మెల్యే నల్లమిల్లి ప్రారంభించారు. అదే విధంగా ఎంజిఎన్ఆర్జి ఎస్ నిధులు 30 వేలుతో పశువుల తాగునీటి కోసం నిర్మించనున్న తొట్టె నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. విద్య విషయంలో విద్య శాఖ మంత్రి నారా లోకేష్ రాజకీయాలకతీతంగా విద్యను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో అనేక సంస్క రణలు తీసుకురావడం జరుగుతుందని ఎమ్మెల్యే నల్లమిల్లి చెప్పారు. కార్యక్ర మంలో మండల టిడిపి అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను), సర్పంచ్లు వారా కుమారి,గిరడా గంగాభవాని,గొల్లు హేమ తులసి, నల్లమిల్లి గోపాలకృష్ణారెడ్డి,మాజీ జెడ్పిటిసి కర్రి శేషారత్నం, తేనేల శ్రీను, బాబూరావు, షేక్ దరియా ఉన్నారు.

ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర - కొవ్వూరు : ఆర్టీసీ ఉద్యోగుల సమస్య లను సత్వరమే పరిష్కరిం చాలని కోరుతూ ఏపీపీ టీడీ నేషనల్ మజ్దూర్ యూనియన్ కేంద్ర కమిటీ మేరకు శుక్రవారం కొవ్వూరు పట్టణంలోని డిపో గ్యారేజ్ నందు గెట్ మీటింగ్ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎస్ డి ముఖర్జీ మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు సమస్యలుగానే ఉన్నాయని సత్వరమే ఆర్టీసీ మేనేజ్మెంట్ సమ స్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల అక్రమ తరలింపులు, సస్పెం డ్లు, 2019 సర్కిల్ ను అమలు చేయాలని, ఉద్యోగుల మెడికల్ విధానం పాత విధానాన్నే అమలు చేయాలని వీహెచ్ఎస్ వల్ల ఎటువంటి ఉపయోగం లేదని తక్షణమే ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రీజనల్ వైస్ ప్రెసిడెంట్. ఎస్ ఎస్ వాసు, రీజనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ. బి. శ్రీను, డిపో సెక్రెటరీ శివ, చైర్మన్ సిహెచ్ రమణ వికెఎం. స్వామి, గ్యారేజ్ అధ్యక్ష కార్యదర్శులు శివ, కృష్ణమోహన్ డిపో కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పత్రిక వ్యవస్థపై దాడులు దుర్మార్గపు చర్య



విశాలాంధ్ర - కొవ్వూరు : ప్రజాస్వామ్య వ్యవస్థలో 4వ స్తంభంగా ఉన్న పత్రిక వ్యవస్థపై, విలేకరుల పైన దాడులు జరపడం కేసులు నమోదు చేయడం దుర్మార్గపు చర్య అని కొవ్వూరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నల్ల స్వామి నాయుడు తెలిపారు. పల్నాడు జిల్లాలోని సాక్షి విలేకరిపై దాడి, ఎడిటర్ ధనుంజయ రెడ్డి , ఆరుగురు రిపోర్టర్ల పై అక్రమ కేసులు బనాయించడం పట్ల కొవ్వూరు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం నందు ఆర్డీవో రాణి సుస్మితకు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నల్ల స్వామి నాయుడు మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న వాస్తవాలను ప్రచు రించిన పత్రిక సంస్థలపై రిపోర్టర్ల పై దాడులు అమానుషం అని ఇప్పటికైనా రిపోర్టర్ల పై దాడులు నిలిపివేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ఎం సత్యనారాయణ, తోట అవినాష్, ఎస్ వి వి సత్య ప్రసాద్, జి రవికుమార్, పి సురేష్, భాను, ఎస్ ప్రకాష్ , జి ఎర్రన్న,జి సూర్య సందీప్ తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమలతో ఒప్పందం విద్యార్థుల అభ్యుదయానికి దోహదం

విశాలాంధ్ర-రాజానగరం : ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యా రంగాలు పరిశ్ర మలతో ఒప్పం దాలు చేసుకోవడం ద్వారా విద్యా ర్థుల అభ్యుదయానికి మరింత దోహద పడతాయనీ గోదావరి గ్లోబల్ విశ్వవిద్యాలయం (జిజియు) ఉప కుల పతి డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. మండలంలోని జిజియు వర్సిటీ హైదరా బాద్ లోని సానే లాబొరేటరీస్ (ప్రయోగశాల)మధ్య ఎంవోయు ఒప్పందాలు చేసుకున్నారు. దీనిలో భాగంగా జిజియు ఛాన్సలర్ కెవివి సత్యనారాయణ రాజు, ప్రోఛాన్సలర్ కె. శశి కిరణ్ వర్మ సమక్షంలో జిజియు ఉపకులపతి డాక్టర్ చంద్రశేఖర్ మరియు సానే ప్రయోగశాల ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆర్.వి.తిలక్, సంస్థ ముఖ్య అధికారి డాక్టర్ శ్రీనివాస్ ఒకరికొకరు శుక్రవారం ఒప్పంద పత్రాలు అందుకున్నారు. విద్యార్థులు అధ్యాపకులు పరిశ్రమకు ఈ నూతన ఎంవోయుతో ఎంతో ప్రయోజనం చేకూరు తుం దని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిజియు పరిశోధనాభివృద్ధి డైరెక్టర్ ఆర్. ఎస్ రాజు, గైట్ స్కూల్‌ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎండి ధనరాజు పాల్గొన్నారు.

విద్యార్థులను తీర్చిదిద్దడంలో అధ్యాపకుల పాత్ర కీలకం

- బీఈడీ రికార్డుల మూల్యంకణాన్ని పరిశీలించిన వీసీ

విశాలాంధ్ర - రాజానగరం : నేటి బీఈడీ విద్యార్థులే రేపటి గురువులని అటువంటి విద్యార్థులను తీర్చిదిద్దడంలో అధ్యాపకుల పాత్ర ఎంతో కీలకమని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య సత్తుపాటి ప్రసన్నశ్రీ అన్నారు. మండలంలోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం నందు వర్సిటీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రికార్డుల మూల్యాంకనాన్ని వీసీ ఆచార్య ఎస్ ప్రసన్న శ్రీ శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు.దీనిలో భాగంగా పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా వీసీ ప్రసన్నశ్రీ మాట్లాడుతూ భావితరాలకు గురువులుగా బీఈడీ విద్యార్థులు ఉంటారని కాబట్టి విద్యార్థులకు విద్యతో పాటు విలువలను నేర్పించాలన్నారు.గురువు లకు ఉండవలసిన మంచి లక్షణాలను తరగతి గదిలో బోధించాలని ఉత్తమ గురువుగా విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత బీఈడీ అధ్యాపకులపై ఉందన్నారు. మూల్యాంకనానికి సంబంధించిన పలు సూచనలు సలహాలను అందించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జి సుధాకర్, విద్యా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్.కె సుబ్బారావు, ఆర్.సాంబశివ రావు, ఎం.గోపాలకృష్ణ మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

డివిజనల్ డెవలప్మెంట్ అధికారిగా ఎంపీడీవో నాతి బుజ్జి

విశాలాంధ్ర - గండేపల్లి : పంచా యతీ రాజ్ కమిషనర్ ఉత్తర్వుల మేరకు ప్రస్తుతం గండేపల్లి ఎంపీ డీవోగా బాధ్యతలు నిర్వహిస్తున్న నాతి బుజ్జి డీఎల్‌డీఓగా పదోన్నతి పొందారు. ఆమె ఏ మండలంలో పనిచేసినా అభివృద్దే లక్ష్యంగా బాధ్యతా యు తంగా పనిచేయడం పరిపాటి ఆమె సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం డీఎల్డి ఓగా నియమించారు. ఆమెకు జగ్గంపేట శాసన సభ్యులు జ్యోతుల నెహ్రూ, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్, ఎంపీపీ చలగళ్ళ దొరబాబు అభినందనలు తెలిపారు.ఇతర ప్రజా ప్రతినిధులు, పరిపాలన అధికారి చంద్రరావు కార్యాలయ సిబ్బంది, ఉపాధి హామీ ఏపిఓ కృష్ణంరాజు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గెజిటెడ్ అధికారుల సంఘం నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

చిన్నారి ఆరోగ్యం కార్యక్రమం రూపకల్పన

పోషణ అభియాన్ గోడప్రతి ఆవిష్కరణ
- కలెక్టర్ పి ప్రశాంతి

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : జిల్లాలో పోషక ఆహార లోపం, దీర్ఘ కాలిక అనారోగ్యంగా ఉన్న పిల్లల్ని గుర్తించి వారి ఆరోగ్యం మెరుగు పరిచే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, “చిన్నారి ఆరోగ్యం” పేరిట కార్యక్రమానికి జిల్లాలో శ్రీకారం చుట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ పి. ప్ర శాంతి తెలియ చేశారు. శు క్రవారం ఉదయం స్థానిక జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ, డీ ఆర్ డి ఏ, వైద్య ఆరోగ్య శాఖ. తది తర సమన్వయ శాఖల అధికారు లతో “చిన్నారీ ఆరోగ్యం ‘కార్య క్రమం పై సమీక్ష సమావేశం నిర్వహించారు. తొలుత పోషణ అభియాన్ గోడప్రతిను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, సామాజిక బాధ్యత కింద పోషకాహారం లోపం ఉన్న, దీర్ఘ కాలిక అనారోగ్యం ఉన్న పిల్లల్ని గుర్తించి సాధారణ స్థితికి తీసుకుని రావడంలో భాగంగా “ చిన్నారి ఆరోగ్యం కార్యక్రమంకు రూపకల్పన చెయ్యడం జరుగుతుందన్నారు. టీబీ తో బాధపడుతున్న పిల్లలు, హెచ్ఐవి, తల సేమియా, సికిల్సెల్ తల సేమియా. దీర్ఘ కాలిక వ్యాధులతో బాధపడుతున్న పిల్లల్ని గుర్తించి, వారి ఆరోగ్య స్థితి గతులను గుర్తించి, తగిన వైద్య సహాయం అందించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ కే విజయ కుమారి, అడిషనల్ డీఎం అండ్ హెచ్ ఓ, డాక్టర్ ఎన్. వసుంధర, డిఆర్డిఏ పిడి, ఎన్ వి వి ఎస్ మూర్తి, వైద్య అధికారి డాక్టర్ హరిచంద్ర ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

పోషక ఆహారంపై అవగాహన

విశాలాంధ-పెరవలి: గర్భిణులు తప్పనిసరిగా పోషణ కరమైన ఆహారం తీసుకోవాలని అంగన్వాడీ సూపర్ వైజర్ సరోజినీ అన్నారు. శుక్రవారం లంకమాలపల్లి అంగ న్వాడీ సెంటర్ వద్ద పోషణ ప్యాక్వా డా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో బాలింతలను తల్లులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ గర్భం దాల్చిన రోజు నుండి పిల్లలు రెండు సంవత్సరాల వయసు వచ్చు వరకు తల్లి బిడ్డ పోషణకరమైన ఆహారం తీసుకోవాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే బలమైన ఆహార పదార్ధాలను ఉపయో గించుకోవాలన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు అంగన్వాడీ సిబ్బంది మహిళలు పాల్గొన్నారు.

గ్రామాల మౌలిక సదుపాయాలకు ప్రణాళిక సిద్ధం

- రివ్యూ సమావేశంలో ఎమ్మెల్యే బత్తుల

విశాలాంధ్ర - రాజానగరం : భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని గ్రామాలు అభివృద్ధి సాధిస్తూ సుందరీకరణకు చేసేం దుకు అధికారులు తోడ్పాటు అందించాలనీ ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ అన్నారు. మండల కేంద్రమైన రాజానగరం లోని ఎంపిడివో ఝాన్సీరాణి ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులతో శుక్రవారం రివ్యూ సమావేశం నిర్వహించారు. దీనిలో భాగంగా వివిధ అంశాలపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల మాట్లాడుతూ గ్రామాలకు కావాల్సిన అన్ని రకాల అవసరాలు, మౌలిక వసతులు పక్కా ప్రణాళికతో అమలు చేయడానికి పక్క ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. తొలుత జ్యోతిరావు పూలే జయంతినీ పురస్కరించుకొని జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సమావేశంలో నా సేన నా వంతు కో ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి, ఈవోపీఆర్డీ వై.వివిఎస్.ఎన్ లక్ష్మీ, వివిధ శాఖల మండల అధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత బస్సుకు వేళాయే.. ఏపీకి కేంద్రం వరం!

- రాజమండ్రి కాకినాడ రెండు డిపోలకు 50 బస్సులు చొప్పున కేటాయింపు

విశాలాంధ్ర-కొవ్వూరు: కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి ఇటీవల కాలంలో పలు వరాలను ప్రకటిస్తుంది దీనిలో భాగంగా కేంద్ర నుంచి రాష్ట్రానికి 1050 ఎలక్ట్రిక్ బస్సులను కేటాయించింది దీనిలో భాగంగా తొలి విడతలో 750 బస్సులను రాష్ట్రానికి పంపనుంది. మళ్లీ విడతలో మిగిలిన 300 బస్సులను పంపిస్తారు. విద్యుత్ బస్సుల రాకతో మహిళలకు ఇచ్చిన ఫ్రీబస్సు హామీపై మరోసారి చర్చ సాగుతోంది. ప్రస్తుతం కేంద్రం నుంచి వస్తున్న బస్సులను ఉచిత బస్సుల కోసమే వినియోగించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఏపీలో టీడీపీ అధినేత చంద్రబాబు గత ఏడాది ఎన్నికలకు ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో కీలకమైంది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం. దీనిని ప్రారంభించేందుకు ఇప్పటికే రెండు ముహూర్తాలు పెట్టుకున్నా అవి సక్సెస్ కాలేదు. అయితే ఇప్పుడు తాజాగా దీనికి సంబంధించిన కీలక అప్డేట్ తెర మీదికి వచ్చింది. కేంద్ర ప్రభుత్వం నుంచి విద్యుత్ తో నడిచే ఎలక్ట్రిక్ బస్సులు ఏపీకి రానున్నాయి. ఏకంగా 750 బస్సులను కేంద్రం ఏపీకి పంపుతోంది. త్వరలోనే ఇవి ఏపీకి చేరుకుంటాయని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. వీటిని సీఎం చంద్రబాబు ప్రారంభించి ఆయా జిల్లాలకు పంపించనున్నారు.

21న కాకినాడ బార్ అసోసియేషన్ ఎన్నికలకు సిద్ధం

విశాలాంధ్ర - కాకినాడ : ఈనెల 21వ తేదీన కాకినాడ బార్ అసోసియేషన్ ఎన్నికలకు సిద్ధమై ంది. నామినేషన్ ఘట్టం పూర్తయి ఈరోజు పోటీ చేసే అభ్యర్థుల తుది జాబితాను ఎన్నికల కమిటీ ప్రకటించారు. అధ్యక్ష పదవికి ఏలూరు సుబ్రహ్మణ్యం, పెందుర్తి ప్రసన్న కుమార్ పోటీ పడుతున్నారు. ఉపాధ్యక్ష పదవికి పెన్మాత్స రామచంద్ర రాజు, ముత్తా వెంకన్న పోటీలో ఉన్నారు. కార్యదర్శికి చెక్కపల్లి వీరభద్రరావు, కేవీవీ ఎస్ఎన్ మూర్తి, రెడ్డి అన్నవరం, ఓబుల శెట్టి సత్యనారాయణ తలపడుతు న్నారు. సహాయ కార్యదర్శికి వెలు గొట్ల శ్రీనివాసు, బండి నరేంద్ర పోటీకి దిగారు. ట్రెజరర్‌కు కోకా వెంకటకృష్ణ, గెద్దాడ వెంకట దుర్గాప్రసాద్ పోటీలో ఉన్నారు. లైబ్రరీ కార్యదర్శిగా మేడపాటి రామారెడ్డి, గండికోట కళ్యాణి, షేక్ అమీర్ జానీ పోటీ పడుతున్నారు. స్పోర్ట్స్ అండ్ కల్చర్ సెక్రటరీగా మంగా వెంకట శివరామకృష్ణ (కృష్ణ), జేబీఎస్ విజయ్ కుమార్, గింజల చక్రవర్తి తలపడుతున్నారు. లేడీ రిప్రజెంట్‌గా గంగాల దివ్యశ్రీవిద్య, సమ్మంగి స్వర్ణలత పోటీ చేస్తున్నారు. సూపర్ సీనియర్ కమిటీ మెంబర్గా వేగుళ్ళ వెంకట రమణ మూర్తి, సీనియర్ కమిటీ మెంబర్‌గా నక్క వసంత కుమార్, షేక్ ఫ్రైమ్ నజీర్ పోటీకి సిద్ధమయ్యారు.

అక్రమ కేసులను ఎత్తివేయాలి

ఏపీయుడబ్ల్యూజే డిమాండ్

విశాలాంధ్ర - కొత్తపేట : పల్నాడు జిల్లాలో జరిగిన సంఘటనలకు సంబం ధించి సాక్షి సంపాదకులు ధనుంజయ రెడ్డి, విలేకరులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని ఏపీయూడబ్ల్యూజే ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కార్యవర్గ సభ్యులు కొత్తపేట ప్రెస్ క్లబ్ సభ్యులు డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగవ స్థంభంగా ఉన్న పత్రిక వ్యవస్థపై, విలేకరుల పైన అమా నుషంగా దాడులు జరపడం, కేసులు నమోదు చేయడం దారుణమని అన్నారు. ఏపీయుడబ్ల్యుజే నాయకులు మాట్లాడుతూ అన్యాయంగా, అక్రమ ంగా సాక్షి విలేకరులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సాక్షి సంపాదకులు విలేకరులు పై ప్రభుత్వం కక్ష సాధింపు చర్యగా అక్రమ కేసులు బనయించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. అక్రమ కేసులను ఉపసంహరించుకోవాలని కోరుతూ శుక్రవారం సాయంత్రం కొత్తపేటలో తహసిల్దార్ వై రాంబాబుకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వైస్ ప్రెసిడెంట్ జగతా రాంబాబు, కార్యవర్గ సభ్యుడు అడప ప్రసాద్, కొత్తపేట ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి జితేంద్ర, కోశాధికారి శ్రీకాకుళపు బాబి, సభ్యులు చోడపునిడి ఏసు, బొరుసు సాయి తదితరులు పాల్గొన్నారు.

నిందితుడికి యావజ్జీవ కారాగార శిక్ష

విశాలాంధ్ర - చాగల్లు : గతంలో జరిగిన అత్యాచార కేసుకు సంబంధించిన ముద్దాయికి యావజ్జీవ కారాగార శిక్ష విధించారు. ఈ సందర్భంగా పోలీస్ తెలిపిన ప్రకారం తూర్పుగోదావరి జిల్లా చాగల్లు మండలం ఊనగట్ల గ్రామంలో 2017 సంవత్సరంలో మతిస్థిమితం లేని 16 సంవత్సరాల అమ్మాయిని రాజ మండ్రికి చెందిన ముద్దాయి నందా శ్రీనుఅపహరించి అత్యాచారం చేయగా కేసు నమోదైంది. వాద ప్రతివాదనలు విన్న గౌరవ ఏలూరు కోర్టు జడ్జి ఫోక్సో చట్టం కింద ముద్దాయికి యావజ్జీవ కారాగార శిక్ష, రూ.5వేలు జరిమానా విధించి, బాధితురాలకు రూ.2లక్షల నష్టపరిహారం చెల్లించాలని ఆదేశించారు.

చేబ్రోలులో ఆకట్టుకున్న గుర్రపు పందెలు

విశాలాంధ్ర-గొల్లప్రోలు : గొల్లప్రోలు మం డలం చేబ్రోలు గ్రామంలోని గల పవన్ కళ్యాణ్ నివాసం వెనక ఉన్న అడవి పుంత రోడ్డు నందు శుక్రవారం శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకుని రాష్ట్రస్థాయి గుర్రపు పందాల పోటీలను నిర్వహించారు. ఈ గుర్రపు పందె లను తిలకించేందుకు రాష్ట్ర నలమూల నుంచి వచ్చిన ప్రజలతో ఆ ప్రాంత మంతా కిక్కిరిసి పోయింది. అనంతరం గెలుపొందిన 10 మంది విజేతలకు నగదు, ట్రోఫీలను కమిటీ సభ్యులు అందజేశారు.

జాతర తీర్థ మహోత్సవాల్లో నిబంధనలు పాటించాలి

విశాలాంధ్ర-కాజులూరు : జాత రలు తీర్థమహోత్సవాల్లో నిబంధ నలు కచ్చితంగా పాటించాలని గొల్లపాలెం ఎస్సై ఎం మోహన్ కుమార్ తెలిపారు. శుక్రవారం మండలంలోని గొల్లపాలెం శివారులో గల ధనమ్మ తల్లి తీర్థ మహో త్సవాల్ని పురస్కరించుకుని ఆలయ కమిటీతో సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఎస్సై మోహన్ కుమార్ మాట్లాడుతూ జాతరలు తీర్థ మహో త్సవాలు నిర్వహించేటప్పుడు ఆలయ కమిటీలు భక్తులకు ఎటువంటి ఇబ్బం దులు కలగకుండా నియమ నిబంధనలు కచ్చితంగా పాటించాలి అన్నారు. ఈనెల 16, 17 తేదీల్లో గొల్లపాలెం శివారులో గల ధనమ్మతల్లి ఆల యానికి జాతర, తీర్థ మహోత్సవం జరుగుతుందన్న ఆలయ నిర్వాహకులు ఆదం వెంకటేశ్వర్లు, ఆదం ధర్మారావుతో చర్చించారు. సెలపాక సర్పంచ్ పోతు గనిరాజు, గొల్లపాలెం స్టేషన్ రైటర్ బలరాం సిబ్బంది వెంకటరమణ శేఖర్ పాల్గొన్నారు.

ప్రకృతి విపత్తుల పై శిక్షణ

విశాలాంధ్ర-సీతానగరం: ప్రకృతి విపత్తుల ఎలా ఎదుర్కోవాలో మండల అధికారులు మూడు రోజుల పాటు సాగిన శిక్షణ తరగతులు ప్రకృతి విపత్తుల్లో ప్రమాదాల నివారణ పై మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులకు మూడవ రోజు శిక్షణ తరగతులు జరిగాయి. ఈ శిక్షణను డిజాస్టర్ రిస్క్ రిడెక్షన్ ట్రైనర్ డి.శ్రీనివాస్ శిక్షణ ఇవ్వగా తహసీల్దార్ ఎ.శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సంద ర్భంగా తహసీల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రకృతి విపత్తులను సమర్థంగా ఎదుర్కొని, నష్ట నివారణకు తగినచర్యలు తీసుకోవాలన్నారు. తుపాన్, భూకం పాలు, వరదలు, మొదలగు ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు ప్రజలను ఏ విధంగా రక్షించాలి అప్పుడు అత్యవసరంగా తీసుకోవాల్సిన చర్యలు, జాగ్రత్తలు పై మండల అధికారులకు మూడు రోజుల పాటు శిక్షణ జరిగింది. ఈ శిక్షణ అనంతరం గ్రామ స్థాయి అధికారులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు. ఎంపిడిఓ ఎమ్ భారతి, విద్యుత్ శాఖ ఏ ఈ చంద్రమోహన్, ఎస్ ఐ రామ్‌ప్రసాద్, ఏఓసుబ్రమణ్యం, మొదలగు మండల అధికారులు పాల్గొన్నారు.

ఆక్వా చెరువులు పై ప్రజలు ఆందోళన

విశాలాంధ్ర - అల్లవరం : కొమరగిరిపట్నం గ్రామంలొ అక్వా చెరువులు పై ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అధికార యంత్రాంగం చూసి చూడ నట్టు వ్యవహరించడంతో గ్రామ ప్రజలు మండి పడుతున్నారు. కొమరగిరి పట్నం నీటి సంఘం ఫరిధిలో పంట కాలవలోకి ఆక్వా చెరువులు ఉప్పు నీరు వదలడంతో పశువులు నీరు త్రాగెందుకు నీళ్లు లేక రైతులు ఇక్కట్లు పడుతు న్నారు. కొబ్బరి తోటల్లో అంతరి పంటలు పూర్తిగా పాడైపోతున్నాయి. ఎన్ని సార్లు ఉన్నత అధికారులకి ఫిర్యాదు చేసినప్పటికి అధికారయంత్రాంగం పట్టిం చుకోవడం లేదు గ్రామంలొ తాగు నీరు లేక ఇబ్బంది పడుతుంటే ఆక్వా సాగు పేరుతో ఉప్పు నీరు బోర్లు వేసి సాగు చేయడంతో గ్రామంలొ బావులు అన్ని ఉప్పు నీరుగా మారిపోయని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే కాట్రేనికోన, పల్లం గ్రామాల్లో వ్యాధులు వస్తున్నాయి అని ప్రచారం చేయడంతో కొమరగిరి పట్నంలొ ఎటువంటి వ్యాధులు వస్థాయని భయందోళన చెందుతున్నారు. ఇప్పటికయినా సంబందింత అధికారులు గ్రామాల్లో పరిశీలించి ఉప్పు నీరు సాగు చేయకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలి

-వైద్యులతో రైల్వే అడ్వైజర్ బోర్డు సభ్యులు బొమ్ముల

విశాలాంధ్ర - రాజా నగరం : మండు వేసవినీ దృష్టిలో పెట్టుకొని ప్రజలకు నిత్యం వైద్యులు అందుబాటులో ఉండాలనీ కడియం రైల్వే అడ్వైజర్ బోర్డు సభ్యులు బొమ్ముల సతీష్ అన్నారు. గావ్ చలో అభియాన్ (పల్లెకు పోదాం చలో) కార్యక్రమంలో భాగంగా మండలంలోని పాలచర్ల ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం సందర్శించారు. దీనిలో భాగంగా అక్కడి వైద్యులతో పలు అంశాలపై చర్చించారు. అలాగే స్థానిక స్కూల్, అంగన్వాడి కేంద్రాలను సందర్శించారు. చిన్నారులను పలు ప్రశ్నలు అడిగి తెలుసుకు న్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను అంగన్వాడి లకు వివరిం చారు. విద్యార్థులు ఆరోగ్యం పై మరింత శ్రద్ధ వహించాలని, పోషక ఆహారాలు సమయానికి చిన్నారులకు,గర్భిణీ స్త్రీలకు,బాలింతలకు అందించా లని సూచించారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు వివిధ కార్యక్రమాలు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చేపడు తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బిందు శేఖర్, నాయకులు మెండి ప్రసాద్, గణేష్, ఫణి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే

విశాలాంధ్ర - ఆలమూరు : బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి జ్యోతిరావు పూలేవిశేష కృషి చేశారని మండలంలోని జొన్నాడ గ్రామానికి చెందిన ఎన్డీఏ కూటమి నాయకులు అన్నారు. వారి ఆధ్వర్యంలో శుక్రవారం జ్యోతి రావు పూలే 199వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహి ంచి, ముందుగా గ్రామంలోని జ్యోతిరావు పూలే విగ్రహా లకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ అంటరానితనం, మహాత్మా జ్యోతిరావు పూలే జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అభివర్ణించారు. ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

జగ్గంపేట : కుల వ్యవస్థ నిర్మూలన కోసం పాటుపడిన మహానీయుడు జ్యోతిరావుపూలే అని ఆర్యవైశ్య కార్పొరేషన్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త కొండబాబు అన్నారు. స్థానిక వారి కార్యాలయంలో పూలే చిత్రపటానికి ఆయన పూల మాలలు వేసి నివాళులర్పించారు. జనసేన పార్టీ నాయ కులు మాదారపు వీరబాబు, రాజనాల శ్రీను, కురుమల్ల నాగేశ్వరరావు, బిజెపి నాయకులు పల్ల రాము, బియ్యంపల్లి రమణ, హైస్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కడియం : సామాజిక అసమానతలు రూపుమాపేందుకు పోరాడిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతి రావు పూలే అని జేగురుపాడు సర్పంచ్ యాదల సతీష్ చంద్ర స్టాలిన్ అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా కడియం మండలం, జేగురుపాడు గ్రామంలో గల పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు ఆకుల సుధాకర్, మరిశెట్టి నాగన్న, స్థానిక యువత పాల్గొన్నారు.

రాజమహేంద్రవరం : రాజమహేంద్రవరం గోదావరి నది ఒడ్డున గల "మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహం" వద్ద కుమ్మర శాలివాహన సామాజిక వర్గానికి చెందిన రాష్ట్ర నాయకులు, ఇతర బీసీ సామాజిక వర్గ నాయకులు, మహిళలు అనేకమంది "మహాత్మా జ్యోతిబాపూలే 198వ జయంతికి ఘన నివాళులర్పించారు. "కుమ్మరి శాలి వాహన రాష్ట్ర ఉపాధ్యక్షులు దాలిపర్తి వేమన" మాట్లా డుతూ, 1827 వ సంవత్సరంలో "బి.సి సామాజిక వర్గాల ఆశాజ్యోతి జ్యోతిబాపూలే జన్మించి", ఎన్నో ఇబ్బందులను, అవమానాలను ఎదుర్కొని విద్యను అభ్యసించడమే కాకు ండా, వారి "సహ ధర్మచారిని శ్రీమతి సావిత్రి పూలే" గారి ద్వారా మహిళా సోదరీమణులకు విద్యాబుద్ధులు చెప్పించి, నేటి మహిళా అభ్యున్నతికి ఎంతో పాటు పడ్డ జ్యోతి బాపూలే బీసీ సామాజిక వర్గాల వారికే కాకుండా, "డాక్టర్ బి.ఆర్అంబేద్కర్‌కి కూడా మార్గదర్శకులు" అయ్యారన్నారు. కుమ్మర శాలివాహన సంఘ రాష్ట్ర నాయకులు మెరుగు మిల్లి సత్యనారాయణ, పేరూరి గంగాధరం, డాక్టర్ వై ఎ వడయార్, టి.విరావు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

కొవ్వూరు : సమాజంలో అణచివేతకు గురికాబడిన అణ గారిన వర్గాల ప్రజలకు అండగా నిలుస్తూ సమ సమాజ స్థాపనకే నిరంతరం శ్రమించిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని కొవ్వూరు నియోజకవర్గం శాసన సభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని కొవ్వూరు పట్టణంలోని టీడీపీ కార్యాలయం నందు జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. కార్యక్రమంలో కొవ్వూరు నియోజకవర్గం టీడీపీ ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, కంటమణి రామకృష్ణ, కొవ్వూరు పట్టణ అధ్యక్షులు దాయన రామకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సూరప నేని చిన్ని, సూర్యదేవర రంజిత్‌కుమార్, జనసేన కొవ్వూరు నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే టీవీ రామారావు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

అనపర్తి : సమాజంలో కుల వివక్ష, అంటారనితన పై పోరాటం చేసి బడుగు బలహీన వర్గాలకు హక్కులు, మహి ళలకు విద్యావకాశం కల్పించిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే అని ఎమ్మెల్యే నల్లమిల్లి రామ కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా స్థానిక ఎర్రకాలు వంతెన వద్ద గల ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఎమ్మెల్యే నల్లమిల్లి నివాళులర్పించారు. టిడిపి మండల అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను), పలువురు ప్రతినిధులు, ఎన్ డి ఏ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

గోపాలపురం : అణగారిన వర్గాల అభ్యున్నతికి మహాత్మా జ్యోతిరావ్ పూలే ఎంతో కృషి చేసారాని గోపాలపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ దొడ్డిగర్ల సువర్ణరాజు అన్నారు. గోపాలపురంలో శుక్రవారం జ్యోతిరావ్ పూలే జయంతిని నిర్వహించారు. ఏస్బిఐ ఎదురుగా ఉన్న పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

వైసీపీఆధ్వర్యంలో : వైసీపీ ఆధ్వర్యంలో గోపాలపురంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు మాజీ హెూంమంత్రి తానేటి వనిత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ శ్రేణులు మాజీమంత్రి పూలమాలలు వేసి పూలే దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఎంపీపీ ఉండవల్లి సత్య నారాయణ ఎస్కే ఖాదర్ వలీ, కూసం రామ్మోహన్ రెడ్డి, వెలగ శ్రీరామ్మూర్తి, పీతల ప్రసాద్‌బాబు, ముల్లంగి శ్రీనివా సరెడ్డి, వింటా ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొత్తపేట : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూలే దంపతులకు భారతరత్న అవార్డు ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మట్టపర్తి సూర్యచంద్రరావు బిజెపి రాష్ట్ర కార్య వర్గ సభ్యులు పాలూరి సత్యానందం కోరారు. పూలే 198 జయంతిని పరిష్కరించుకుని స్థానిక బీసీ కన్వెన్షన్ హాల్ వద్ద పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

కాకినాడ : మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను ముందుకు తీసుకు వెళదామని ఆయన చరిత్రను పిల్లలు ప్రతి ఒక్కరు చదవాలని అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ రాష్ట్ర శెట్టిబలిజ డెవలప్మెంట్ అండ్ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక పాత బస్టాండ్ వద్ద అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ స్వాతి హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షులు మద్ద వికాస్ ఆధ్వర్య ంలో పూలే జయంతి వేడుక జరిగింది. డిసిఎస్ పెంకే శివకుమార్, బుజ్జి, కిరణ్, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

రాజానగరం : ఆధునిక విప్లవకారుడు,తొలిసారిగా ప్రతి ఒకరితో మహాత్మా అని పిలిపించుకున్న మహెూన్నతుడు జ్యోతిరావు పూలే అని రాజ్యాంగ పరిరక్షణ సమితి జిల్లా కన్వీనర్ మేకల లక్ష్మీపతిరావు, మాల ఐక్యవేదిక కన్వీనర్ ముప్పిడి శ్రీనివాస్, అఖిలభారత రైతు కూలి సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు జనుపల్లి సత్తిబాబు అన్నారు. బడుగు బలహీన వర్గాల యోధుడు,విప్లవకారుడైన జ్యోతిభ పూలే 198వ జయంతి వేడుకలు మండలంలోని వివిధ గ్రామాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.మాల ఐక్య వేదిక కార్యవర్గ సభ్యులు కోలాటి చిన్నవెంకన్న, మరుకుర్తి వీరలక్ష్మి, బొలిశెట్టి సత్యవతి, దొమ్మ సీత, గోర్చ దుర్గా, మహిళా కార్యకర్తలు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆత్రేయపురం : మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో నందు ఘనంగా మహత్మా జ్యోతి రావు పూలే జయంతి వేడుకలు ఆత్రేయపురం మండల ప్రజా పరిషత్ కార్యాలయములో మహత్మా జ్యోతి రావుపూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

రావులపాలెం : రావులపాలెం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా మాజీ శాసన సభ్యులు చిర్ల జగ్గిరెడ్డి జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ముఖ్య నాయకులు, కార్యకర్తలు, చిర్ల అభిమానులు పాల్గొన్నారు.

ఏలేశ్వరం : మహిళలకు గొప్ప సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే అని ఏలేశ్వరం మండల అధ్యక్షుడు గొల్లపల్లి బుజ్జి అన్నారు. ఈ మేరకు స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మహనీయుడు జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి పూలే ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కె సూర్యనారాయణ, అన్నవరం పిహెచ్సి వైద్యులు శ్రీలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

పిఠాపురం : మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతిని పిఠాపురం ఆర్ఆర్బి హెచ్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ వూటుకూరి కేశవరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డివి కాశీ విశ్వనాథం, సీనియర్ ఆధ్యాపకులు ఎం సుందరయ్య, అధ్యాపకులు జె మాధవి, ఉన్నిషా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎం సుందరయ్య, డి కాశి విశ్వనాథం మాట్లాడారు.

కరప : కరప మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు శుక్రవారం జ్యోతిరావు పూలే 198వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ శ్రీలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో ఎం అను పమ పాల్గొని మాట్లాడారు. పీడిత బహుజన వర్గాలను పైకి తీసుకొచ్చేందుకు జ్యోతిరావు పూలే ఎంతగానో శ్రమించా రని ఆమె కొనియాడారు. పంచాయతీ విస్తరణ అధికారి ఎస్ శ్రీనివాసరావు మాట్లా డుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన వ్యక్తి జ్యోతిరావు పూలే అని పేర్కొన్నారు. సూపర్నెంట్ నరసింహం, పంచాయతీ కార్యదర్శి వీరభద్ర రావు, సర్పంచ్ వాసం శెట్టి రామారావు, సాదే కుమార్, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

23 నుంచి సీపీఐ ప్రచార జాతాలు

విశాలాంధ్ర - రాజోలు : శత వార్షికోత్సవాలు ప్రచార జాతా ఈనెల 23 భగత్ సింగ్ వర్ధంతి నుంచి ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి వరకు నిర్వహణలో భాగంగా శుక్రవారం రాజోలు నియోజకవర్గం చేరుకుంది. తాటిపాకలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి దేవా రాజేంద్ర ప్రసాద్ జాతాను ప్రారంభించారు. తొలుత మల్కిపురం సెంటర్‌లో డాక్టర్ బాబాసాహేబ్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జాతాను ఉద్దేశించి వక్తలు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలపై, మత కుల విభజన విధానాలు అవలంబిస్తున్నదని, రైతు, కార్మిక, దళిత మహిళా, విద్యార్థి, యువజన వ్యతిరేక ప్రభుత్వ చర్యలకు ప్రజలు క్రియాశీలక కార్యాచరణ ద్వారా మాత్రమే అడ్డుకట్ట వేయగలమని ఆదిశగా ఆయా వర్గాల ప్రజలకు దేశం ఆర్థిక, సామాజిక, రాజకీయ పరిస్థితిని వివరించి చెప్పాలని జాతీయ పార్టీ పిలుపు అనుసరించి జిల్లా పార్టీ ఈ ప్రచార జాతను నిర్వహిస్తుంది అన్నారు. ఈ జాత రాజోలు నియోజకవర్గంలో తాటిపాక, రాజోలు, శివకోడు లాకులు, మలికిపురం, సఖినేటిపల్లి మూడు తూములు, మీదుగా గొంది వరకు జరిగింది.

భూమికోసం భుక్తి కోసం జరిగిన పోరాటంలో 19మంది అమరులయ్యారు : ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీపీఐ జిల్లా కార్యదర్శి సత్తిబాబు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ శత వార్షికోత్సవ సందర్భంగా రాజోలు నియోజకవర్గం ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. సీపీఐ 1925 డిసెంబర్ 26వ తేదీన కాన్పూర్లో ఆవిర్భవించిదని ఈ ఆవిర్భావం చారిత్రక ఘట్టం అన్నారు. సీపీఐ 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని శత వసంతోత్సవాల నేపథ్యంలో పార్టీ రాజకీయ ప్రచార జాత నడుస్తుంది అన్నారు. భారత దేశం చరిత్రలో ఏ రాజకీయ పార్టీ చేయని అసమాన త్యాగం, సాహసం సీపీఐ పార్టీ చేసింది. దేశం కోసం వేలాది మంది కమ్యూనిస్టు యోధులు తుపాకీ తూటలకు ఎదురొడ్డి నిలిచి ఉరితాళ్లను ముద్దాడి బలైయారు. జిల్లాలో 19 మంది అమరులయ్యారు. వారిలో 11 మంది రాజోలు తాలూకా కమ్యూనిస్టు విప్లవ పోరాటంలో అమరులయ్యారు. అంతటి గొప్ప చరిత్ర కలిగిన కమ్యూనిస్టు పార్టీ భవిష్యత్తు నిర్మాణం దిశగా పయనించాలన్నారు. విభజన జిల్లాలో వెనుకబడిన జిల్లా కోనసీమ సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఫ్యాకేజీ తేవడానికి జిల్లాలోని ఎంపీ, మంత్రి, జిల్లాలోని శాసనసభ సభ్యులు ఐక్యంగా జిల్లాను పారిశ్రామిక జిల్లాగా అభివృద్ధి కొరకు చిత్తశుద్ధితో కృషి చేయాలని సత్తిబాబు ప్రతిపాదించారు. కోనసీమ అభివృద్ధి కోసం సీపీఐ ప్రణాళికాబద్ధమైన కార్యాచరణతో కలిసి వచ్చే శక్తులతో పోరుబాటన ముందుకు తీసుకుపోదామని ప్రజానీకానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు నల్లి బుజ్జిబాబు, దేవ సురేష్ బాబు, పుల్లెల ఆనంద్, గడ్డం ప్రభాకర్ రావు, దొండపాటి. భానోజీ, వై వెంకట్, బత్తుల రవిప్రసాద్, దేవ రాజబాబు, సఖిలే శ్రీను, దొండపాటి నరసింహారావు, చొప్పలబెన్ని, డి చంద్ర మోహన్, గొల్ల ఆనందరాజు, బందెల అప్పారావు, ఎడ్ల మాణిరావు తదితరులు పాల్గొన్నారు.

ఆదాయ పెంపుదలకు సమగ్ర ప్రణాళిక రూపొందించాలి

సంబంధిత అధికారులను కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి సూచన

విశాలాంధ్ర - కాకినాడ : జిల్లా కలెక్టర్ కలెక్టర్ షన్మోహన్ సగిలి వ్యవసాయ అనుబంధ రంగాల శాఖల అధికారులు, సంబంధిత రైతులతో ఒక్కరోజు వర్క్ షాప్‌ను శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ కోర్టు హాలులో నిర్వహించారు. ఈ వర్క్ షాప్‌లో కలెక్టర్ మాట్లాడుతూ, ఆర్థిక సుస్థిరతకు దోహదపడే విధంగా ఆయా శాఖల పరిధిలో ఉపాధి యూనిట్ల స్థాపనకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. వ్యవసాయ అనుబంధ రంగాలు, లాభదాయక పంటల సాగు, సేవారంగాలు, ఉత్పత్తి రంగాల్లో యూనిట్ల ఏర్పాటుతో అధిక ఆదాయ అవకాశాలు లభిస్తాయని కలెక్టర్ పేర్కొన్నారు. వ్యవసాయంలో డ్రోన్ టెక్నాలజీ వినియోగం ద్వారా ఖర్చు తగ్గడంతో పాటు దిగుబడి పెరుగుతుందని, పని సులభంగా జరుగుతుందని ఆ విధంగా రైతులకు శిక్షణ ఇచ్చి వారిని ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. వరిలో సన్న రకాలు సాగును ప్రోత్స హించాలని కలెక్టర్ సూచించారు.గొర్రెలు మేకలకు ఫెన్సింగ్ సబ్సిడీపై ఇవ్వాలని రైతులు కలెక్టర్‌ను కోరారు.సమావేశంలో వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ విజయ కుమార్, పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ వెంకటేశ్వర రావు, ఉద్యానవన శాఖ డిప్యూటీ డైరెక్టర్ మల్లికార్జునరావు, ఇతర శాఖల అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

అన్ని సమ్మర్ స్టోరేజి ట్యాంకులు, పశువుల చెరువులను పూర్తి స్థాయికి నింపాలి

కలెక్టర్ షణ్మోహన్ సగిలి

విశాలాంధ్ర - కాకినాడ : రానున్న మూడు నెలల తాగునీటి అవసరాల నిమిత్తం జిల్లాలోని అన్ని సమ్మర్ స్టోరేజి ట్యాంకులు, పశువుల చెరువులను పూర్తి స్థాయికి నింపాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం కలెక్టరేట్ కోర్టు హాలులో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయితీ, జిల్లా పరిషత్, పాడా అధికారులతో వేసవి కార్యాచరణ ప్రణాళికల పై సమీక్షిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వేసవిలో జిల్లాలోని ఏ ఆవాసంలో ప్రజలకు, పశుసంపదకు తాగునీటి కొరత సమస్య కలుగకుండా మందస్తు చర్యలు చేపట్టాలని ఆయన గ్రామీణ నీటి సరఫరా ఇంజనీర్లను ఆదేశించారు. కాలువల ద్వారా ఇరిగేషన్ అవసరాలకు నీటి సరఫరాను ఈ నెల 15వ తేదీతో ముగించి, తదుపరి కాలువల క్లోజర్ వరకూ త్రాగునీటి అవసరాల కోసమే నీరు సరఫరా చేయడం జరుగుతుందని, ఈ 20 రోజుల కాలంలో జిల్లాలోని అన్ని సమ్మర్ స్టోరేజి ట్యాంకులను, పశువుల చెరువు గరిష్ట మట్టానికి నింపాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయితీ అధికారి వి రవికుమార్, జడ్పి సిఈఓ వివివిఎస్ లక్ష్మణరావు, పాడ్ ప్రోజెక్ డైరక్టర్ చైత్రవర్షిణి, ఆర్డబ్ల్యూఎస్ ఇన్చార్జి ఎస్ఈ సిహెచ్ఎన్వి ఎస్ కృష్ణారెడ్డి, డిఈలు, ఏఈలు పాల్గొన్నారు.

వికాశ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా



విశాలాంధ్ర - పెద్దాపురం : శుక్రవారం పెద్దాపురం పట్టణంలోని ఎస్ఆర్‌వి బిఎస్ఏబి మహారాణి కాలేజ్ నందు వికాశ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించారు. నిరుద్యోగ యువత మెగా జాబ్ మేళాలో సుమారు 800 మంది నిరుద్యోగ యువత పాల్గొనగా 600 మంది యువత రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. రిజిస్ట్రేషన్ చేయించుకున్న 600 మంది లొ 350 మంది నిరుద్యోగ యువతీ యువకులు వివిధ కంపెనీలలొ ఉద్యోగాలు సాధించారు. ఉద్యోగాలు సాధించిన యువతకు పెద్దాపురం ఎమ్మెల్యే చినరాజప్ప చేతులు మీదుగా జాబ్ కాల్ ఆఫర్ లెటర్స్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పెద్దాపురం శాసనసభ్యులు చిన్న రాజప్ప మాట్లాడుతూ మిగిలిన నిరుద్యోగ యువత నిరుత్సాహ పడకుండా ఇంకా కమ్యూనికేషన్ స్కిల్స్‌లొ బాగా నేర్పరితనం కలిగే విధంగా ఉచితంగా వికాస ఆధ్వర్యంలో స్కిల్స్ పై అవగాహనా, పట్టుత్వం సంపాదించేలా యువతకు క్యాంప్స్ నిర్వహించి మరల జాబ్ మేళా నిర్వహణ చేపట్టి మిగిలిన నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశం కలిపిస్తామని భరోసా కల్పిఇస్తామని పెద్దాపురం శాసనసభ్యులు జన రాజప్ప తెలిపారు. ఈ సందర్భంగా జాబ్ ఆఫర్ లెటర్లు పొందిన నిరుద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు.

స్వర్ణాంధ్ర ఏ 2047 లక్ష్యసాధన దిశగా...

విశాలాంధ్ర-అమలాపురం : వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర ఏ 2047 లక్ష్య సాధన దిశగా పూర్తి సమన్వయంతో ముందడుగు వేయాలని 20 సూత్రాల కార్యక్రమాల అమలు చైర్మన్ లంకా దినకర్ అధికారులకు పిలుపునిచ్చారు. శుక్రవారం లంకా దినకర్ అధ్యక్షతన కలెక్టరేట్ నందు కేంద్ర ప్రాయోజిత పథకాలు, ప్రాజెక్టుల అమలు పురోగతి, మౌలిక సదుపాయాలకు సంబంధించిన అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్యాల సాధనలో అధికారులే రథ సారథులై వికసిత్ కోన సీమ జిల్లా సాకారానికి సమిష్టిగా కృషి చేద్దామన్నారు. వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర ఏ 2047 దర్శినిక లక్ష్య సాధన దిశగా ముందడుగు వేద్దామని లక్ష్యాల సాధనలో అధికారులే రథ సారధులు కావాలన్నారు. రాష్ట్రంలో 19వ జిల్లాగా కోనసీమ జిల్లాలో సమీక్షను ఫలవంతమైన నిర్వహించినట్లు తెలిపారు. కేంద్ర ప్రాయోజిత కార్యక్రమాల అమలులో క్షేత్రస్థాయి లోటు పాట్లను గుర్తించి వాటిని కేంద్ర స్థాయిలో మరో ఒకసారి చర్చించి అధిగమించేందుకు ముందస్తుగా సమీ క్షలు నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ సంకల్పమైన వికసిత్ భారత్ 2047 ముఖ్యమంత్రి దార్శనికతకు రూపమైన స్వర్ణాంధ్ర ఏ 2047 లక్ష్యాల సాధనకు తద్వారా వికసిత్ కోనసీమ జిల్లా సాకారానికి అవసరమైన కార్యాచరణ, సవాళ్లను అధిగమించేందుకు ఆను సరించాల్సిన ప్రణాళికపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ఉపాధి హామీ పథకం అమలు ద్వారా ఉపాధి కూలీలకు రోజువారి నిర్దేశించిన 300 రూపాయలు వేతనానికి సంబంధించి రూ. 291.20 గరిష్ట వేతనం అందించి రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలవడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీలు తోట త్రిమూర్తులు, జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్, జెసి నిషాంతి, డిఆర్ఓ రాజకుమారి, సిపిఓ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఘనంగా అంబేద్కర్ జయంతి

విశాలాంధ్ర - యానాం : యానాం, డాక్టర్ సర్వేపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భారత రాజ్యాంగ నిర్మాత భారత రత్న డాక్టర్ -బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి కళాశాల ఎస్సీ, ఎస్టీ రైట్స్ విభాగం కో-ఆర్కినేటర్ డాక్టర్ తాతపూడి ముత్యాలు సభ్యులు డాక్టర్, మేడెపల్లి శాంతరావు కో ఆర్డినేటర్ కమిడి ప్రసాద్‌ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, కళాశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

కాకినాడ బీచ్‌లో ఉభయచర ల్యాండింగ్ డ్రిల్

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ బీచ్‌లో పెద్ద ఎత్తున ఉభయచర ల్యాండింగ్ డ్రిల్‌లో దాదాపు 1,000 మంది ఖూ, భారతీయ సైనిక సిబ్బంది పాల్గొన్నారు. ఈ సంఘటన మానవతా సహాయం, విపత్తు ప్రతిస్పందన దృష్టాంతంలో ప్రాతినిధ్యం వహిస్తుంది, దీనిలో ఉమ్మడి సంయుక్త దళాలు ఒక తీర ప్రాంతంలో స్పేస్ ఐఆర్ఎఫ్‌ను భద్రపరచడంతోపాటు, కాల్పనిక ప్రకృతి వైపరీత్యం తరువాత అక్కడ ఫీల్డ్ హాస్పిటల్, సరఫరా పంపిణీ ప్రదేశాన్ని ఏర్పాటు చేయడం వంటి బాధ్యతలను చేపట్టాయి. ఈ కార్యక్రమాన్ని కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి తిలకించారు. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి హైదరాబాద్‌లోని యూఎస్ కాన్సుల్ జనరల్ జెన్నిఫర్ లార్సన్‌ను కలిసి రెండు దేశాలు టైగర్ ట్రంప్ నిర్వహించడం పై ఆమెకు జిల్లా కలెక్టర్ అభినందిం చారు. హైదరాబాద్‌లోని యూఎస్ కాన్సుల్ జనరల్ జెన్ని ఫర్ లార్సన్ మాట్లాడుతూ"ప్రతి సంవత్సరం ఈ కసరత్తు మునుపటి వాటిపై ఆధారపడి కొత్త పుంతలు తొక్కుతుంది," "మా బలగాలు మునుపెన్నడూ లేనం తగా సన్నిహితంగా పనిచేస్తున్నాయి. టైగర్ ట్రంప్‌వంటి వ్యాయామాల ద్వారా యునైటెడ్ స్టేట్స్, భారతదేశం పరస్పర భద్రతా లక్ష్యాలను సాధించి, స్వేచ్ఛా యుతమైన, బహిరంగఇండో-పసిఫిక్ ప్రాంతానికి, వెలుపల హామీ ఇస్తున్నాయి.

పన్ను బకాయి చెల్లింపు గడువు పొడిగింపు

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : నగరపాలక సంస్థకు సంబంధించి ఇంటిపన్ను , ఖాళీస్థలము పన్నుల బకాయి ఉన్న పన్నులు చెల్లింపు కోసం పన్ను బకాయిదారులు ఏప్రియల్ 30వ తేదీ లోగా ఈ అవకాశాన్ని వినియోగించుకొని, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 50శాతం వడ్డీ రాయితీని పొందాలని కమిషనరు కేతన్ గార్గ్ శుక్రవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేసారు.

భూ సర్వేపై గ్రామసభ

విశాలాంధ్ర - ఏలేశ్వరం : రైతులు భూ సర్వేలో పాల్గొని భూ సమస్యలకు పరిష్కారం పొందాలని ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి అన్నారు. ఈ మేరకు మండలంలోని ఎర్రవరం గ్రామంలో తహసిల్దార్ టి ఆనంద్ కుమార్ అధ్యక్ష తన నిర్వహించిన భూ రీసర్వే పై గ్రామ సభ కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా ఎంపిపి గొల్లపల్లి బుజ్జి హజరయ్యారు. డిప్యూటి తహశీల్దార్ కుశరాజు, రీసర్వే డిప్యూటి తహశీల్దార్ సంధ్య, స్థానిక కూటమి నాయకులు బస్వా ప్రసాద్, మైరాల కనకరావు, గంగిరెడ్ల మణికంఠ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.